


## చట్టాలపై అవగాహన కల్పించేందుకు సదస్సులు

2


# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

గురువారం 04 సెప్టెంబర్ 2025 పేజీలు : 12


## గణేష్ మండలిలో మహిళల గాజుల వైనం

ఖానాపూర్ సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి ) ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్లో గల భగత్ యువసేన గణేష్ మండలి లో నవ రాత్రుల సందర్భంగా బుధవారం మహిళలు ఫ్రెండ్షిప్ గాజుల వైనం కార్యక్రమాన్ని జరుపుకున్నారు వినాయకుని ముందు స్నేహపూర్వకంగా మహిళలు గాజులు ఒకరికొకరు వేసుకుంటే పసుపు కుంకుమలతో సౌభాగ్యం కలుగుతుందని అన్నారు



## యుద్ధ ప్రాతిపదికన వరద సహాయక

# పునరుద్ధరణ పనులు

2

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**
**వరద ప్రాంతాల నష్టాలపై సమీ క్ష**

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో అ ధికారులు సమన్వయంతో పునరుద్ధరణ, సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు.

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 3,( ప్రజా జ్యోతి)





2

## ఏపీకే ఫైల్స్ పట్ల అప్రమత్తత తప్పనిసరి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

## చర్లపల్లి - డెహ్రాడూన్ వయా మంచిర్యాల రైల్వే స్టేషన్ ద్వారా ప్రత్యేక రైలు ప్రారంభం

**మంచిర్యాల ,3,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

చర్లపల్లి – డెహ్రాడూన్ వయా మంచిర్యాల రైల్వే స్టేషన్ ద్వారా ప్రత్యేక రైలు ప్రారంభం. సికింద్రాబాద్ జోన్ పరిధిలోని చర్లపల్లి నుంచి డెహ్రాడూన్ వరకు వయా మంచిర్యాల మీదుగా ప్రత్యేక రైలును నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. నేటి నుంచి నవంబర్ 25 వరకు ప్రతి మంగళవారం ఈ రైలు నడుస్తుందని తెలిపారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ లో ఉదయం 5 గంటలకు బయలుదేరి మధ్యలో ఉన్న కాజీపేట రైల్వే స్టేషన్ కు 6:30 కు, రామగుండం కు 7:45 కు, మంచిర్యాల రైల్వే స్టేషన్ కు 8 గంటలకు చేరుకుంటుందన్నారు. అలాగే బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్నగర్ మీదుగా డెహ్రాడూన్ కు చేరుకుంటుందని వివరించారు



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**
**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



వార్త 2లో

## అనిశా వలలో మరో అవినీతి తిమింగలం!

**మంచిర్యాల రూరల్ సెప్టెంబర్ 03(ప్రజాజ్యోతి)**

మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలం కర్ణమామిడి గ్రామపంచాయతీ సెక్రెటరీ అక్కల వెంకటస్వామి 20 వేలు లంచం తీసుకుంటుండగా అనిశా అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనిశా అధికారులు తెలిపిన వివరాల ప్రకారం లబ్ధిదారుడి ఇందిరమ్మ ఇంటి బిల్లు మంజూరు కై గ్రామ పంచాయతీ కార్యదర్శి అక్కల వెంకటస్వామి లబ్ధిదారుడి నుండి 20 లంచం డిమాండ్ చేసాడు. లబ్ధిదారుడు పంచాయతీ కార్యదర్శి పై అనిశా అధికారులకు ఫిర్యాదు అందించాడు. అనిశా అధికారులు కార్యదర్శిని ట్రాప్ చేసి పట్టుకున్నామని తెలిపారు. కార్యదర్శి పై కేసు నమోదు చేసి విచారణ చేపడతామని పేర్కొన్నారు.



# చట్టాలపై అవగాహన కల్పించేందుకు సదస్సులు

### జిల్లా సెషన్స్ జడ్జి ప్రభాకర్ రావు

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 3, (ప్రజా జ్యోతి)**

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగా హన కలిగి ఉండాలనే ఉద్దేశం తో ప్రత్యేక సదస్సులు నిర్వహి స్తున్నామని జిల్లా సెషన్స్ జడ్జి కే. ప్రభాకర్ రావు తెలిపారు. ఉపాధ్యాయులకు దిశా నిర్దేశ కార్యక్రమం, పిల్లల భద్రత, పో క్సో చట్టం - 2012 పై ఉపా ధ్యాయులకు అవగాహన క ల్పించే నిమిత్తం, మహిళా, శి శు, వికలాంగులు, సీనియర్ సి టిజన్ల సంక్షేమ విభాగం ఆధ్వ ర్యంలో "రైజింగ్ 2047" కార్య క్రమం సెప్టెంబర్ 2, 3 తేదీలలో రెండు రోజుల అవగాహన కా ర్యక్రమం డబ్ల్యూ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా కె. ప్రభాకర రావు, ప్రిన్సిపాల్ జిల్లా సెషన్స్ జడ్జి, జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ హాజరై జ్యోతి ప్ర జ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రా రంభించారు. అనంతరం అవ గాహన కార్యక్రమానికి సంబం ధించిన పోస్టర్లను ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ప్రతినిధులు పా ల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్ల ల రక్షణ, పోక్సో చట్టంలోని ప్ర ధాన అంశాలు, ఉపాధ్యాయు ల బాధ్యతలు వంటి అంశాల పై మేధో సమాలోచనలు నిర్వ హించారు.జిల్లా సెషన్స్ జడ్జి ప్ర భాకర్ రావు మాట్లాడుతూ చ ట్టాల పై అవగాహన కల్పించేం దుకే ఈ అవగాహన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేయడం జరి గిందని, 2012 చట్టం పై అవ గాహన క లిగి ఉండాలని ఆ న్నారు. ఎన్ని చట్టాలు వచ్చినా మనషుల ఆ లోచనలోమార్పు రానంత వరకు ఎన్ని చట్టాలు వచ్చినా అవి వృధా ఆన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలను తెలు సుకోవాలని, ఉపాద్యాయులు విద్యార్ధులను మీ పిల్లలుగాభా వించి బాల్యాన్ని కాపాడాలని ఆన్నారు. విద్యా సంస్థలన్నీ పి ల్లల భద్రతకు అత్యంత ప్రాధా న్యత ఇవ్వాలని, ఏవైనా అను మానాస్పద సంఘటనలు వె లుగులోకి వస్తే వెంటనే సంబం ధిత అధికారులకు తెలియ జే యాలని సూచించారు. జిల్లా క లెక్టర్



రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు మాట్లా డుతూ పిల్లల భద్రత కోసం పో క్సో చట్టం - 2012 పై అవగా హన అవసరం అన్నారు. పిల్ల లపై లైంగిక నేరాలను నివారిం చేందుకు రూపొందించబడిన పోక్సోచట్టం - 2012 (%ూతీశ్రీవష్ అశీఅ శీట జష్ట్రఱశ్రీసతీవఅ టతీశీఎ ూవ ఇఖుశ్రీ ూటటవఅషెవం చాష్%) పై ఉ పాధ్యాయులు, తల్లిదండ్రులు, బాలల సంరక్షణలో ఉన్న ప్రతి ఒక్కరికీ పూర్తి అవగాహన కలి గి ఉండాల్సిన అవసరం ఉంద ని సూచించారు. ఈ సందర్భం గా అధికారులతో పాటు న్యా య నిపుణులు పోక్సోచట్టం లోని ముఖ్యమైన సెక్షన్లు, శిక్ష లు, బాధితులను సంరక్షించే వి ధానాలు వంటి అంశాలను వివరించారు.

**చట్టంలోని ముఖ్యాంశాలు:**

18 సంవత్సరాల లోపు పిల్లల పై లైంగిక వేధింపులు, దాడు లు, అసభ్య ప్రవర్తనలకు కఠిన శిక్షలు. బాధితుల గోప్యతకు పూర్తి భరోసా. బాధితుల పై మానసిక ఒత్తిడి లేకుండా వి చారణ న్యాయ ప్రక్రియ. తల్లి లేదా మహిళా అధికారిని సమ క్షంలో మౌఖిక సమాచారం న మోదు. ఈ చట్టంపై ప్రతి పాఠ శాల, విద్యాసంస్థ, బాల సంర క్షణ కేంద్రాల్లో అవగాహన కా ర్యక్రమాలు నిరంతరం నిర్వ హించాల్సిన అవసరం ఉంది. ఈ కార్యక్రమంలో అదనపు క లెక్టర్ శ్యామలాదేవి,డిడబ్లువొ మిల్కా, డీఎస్పీ జీవన్ రెడ్డి, త దితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన వరద స హాయక పునరుద్ధరణ పనులు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**వరద ప్రాంతాల నష్టాలపై సమీ క్ష**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 3,( ప్రజా జ్యోతి)**

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో అ ధికారులు సమన్వయంతో పు నరుద్ధరణ, సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుదవారం సంబం ధిత జిల్లా అధికారులతో గూ గుల్ మీట్ నిర్వహించి, వరద ప్రభావిత ప్రాంతాలలో తక్షణ సహాయక చర్యలు,పున రుద్ధ రణ పనుల పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇటీవ ల వచ్చిన వరదల కారణంగా కలిగిన నష్టాలను సమీక్షించి, అన్ని శాఖలకు సూచనలు చే శారు. వరద ప్రభావిత ప్రాంతా లలో రోడ్లు, రవాణా సౌకర్యా లను తక్షణమే పునరుద్ధరించ డం,వరద బాధిత గ్రామాలలో తాగునీటి సదుపాయాలను కల్పించడం,జరిగిన నష్టాలను వెంటనే అంచనా వేసి మర మ్మ తులు చేపట్టడం, శాఖల మధ్య సమన్వయం అత్యవస రమని, ప్రత్యేకంగా హితవు ప లికారు. ప్రభావిత కుటుంబాల కు సమయానుకూలంగా సహా యం, పునరావాసం అందిం చేందుకు అధికారులు కలిసి పని చేయాలని ఆయన ఆదే శించారు. ఈ సమావేశానికి ఏసీ రెవెన్యూ, సీఈఓ జడ్పీ, డీపీఓ, ఆర్%డ%బీ, పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ, పబ్లిక్ హెల్త్ శాఖల ఇంజనీర్లు, ఈఈ గ్రిడ్, మున్సిపల్ కమిషనర్, డీ ఎల్పీఓలు ఇతర అధికారులు హాజరయ్యారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిత తనిఖీ

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

జైపూర్: సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి)

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం గంగిపల్లి గ్రామంలోని పల్లె దవాఖాన, ఆసుపత్రికి వెళ్లే రోడ్డు ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె దవాఖాన కు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. కుందారం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రిజిస్టర్లు, మందుల నిల్వలు, వార్డులను పరిశీలించి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, వంటశాల, హాజరు పట్టిక, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నిత్యవసర సరుకులను వినియోగించాలని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించడంతో పాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వ విద్య సంస్థలను అభివృద్ధి చేస్తూ నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకే ఫైల్స్ పట్ల అప్రమత్తత తప్పనిసరి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆర్టిఏ ఈ చలాన్ పేరుతో వా ట్సాప్ లో ఫేక్**

**అప్లికేషన్ చక్క ర్లు**

**ప్రజలు అప్రమత్తంగా**

**ఉండాల ని సూచన**

**వాట్సప్ గ్రూపులలో అడ్మిన్ లు ఇలాంటి వాటిని వెంటనే తీసివేయాలి**

**నకిలీ అప్లికేషన్ల ద్వారా డాటా చోరీ, సైబర్ క్రైమ్ జరిగే**


**ఆస్కా రం**

**సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930 కి సంప్రదించాలని**

**సూ చన**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 3, (ప్రజా జ్యోతి)

ప్రస్తుత సమాజంలో సైబర్ నే రాలు పెరుగుతున్న సందర్భం గా ఆదిలాబాద్ జిల్లాలో నకిలీ అప్లికేషన్లు ఏపీకె ఫైల్స్ వాట్సా ప్ గ్రూపుల లో తిరుగుతున్న సందర్భంలో ప్రజలు అప్రమత్త తో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ తెలిపారు. ప్రస్తుతం ఆదిలా బాద్ జిల్లాలో ఆర్టిఏ ఈ చలా న్ పేరుతో ఏపీకె ఫైల్ తిరుగు తున్న సందర్భంలో జిల్లా ఎస్పి పత్రికా ప్రకటన ద్వారా ప్రజల కు ప్రజలందరికీ అవగాహన కలిగి ఉండాలని వివరాలను వెల్లడించారు. ఏపీకే ఫైల్స్ ద్వా రా డాటా చోరీ, సైబర్ క్రైమ్ జ రిగే అవకాశాలు ఉన్నంత వాటి ని ఇన్స్టాల్ చేయకుండా ఉం డాలని సూచించారు. అలాం టివి గ్రూపు లో సంచరిస్తే గ్రూప్ అడ్మిన్లు, సభ్యులు దానిని గ్రూ ప్ నుంచి తీసివేయాలని సూ చించారు. ఎలాంటి అత్యవ సర




పరిస్థితుల్లోనైనా సైబర్ క్రైమ్, హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి ఫోన్ ద్వారా సంప్ర దించాలని సూచించారు. ఎలాంటి సోషల్ మీడియా లేదా డబ్బు నష్టపోయినట్లైతే గోల్డెన్ హవర్ లోపు సైబర్ క్రై మ్ హెల్ప్ లైన్ నెంబర్ కు సం ప్రదించాలని సూచించారు.

# అట్టహాసంగా నిర్మల బ్రహ్మణ సంఘ వినాయక నిమజ్జనం

## గణపతి నామస్మరణ తో మార్మోగిన పురవీధులు

## మహా పూర్ణాహుతితో ముగిసిన వినాయక సప్తాహ ఉత్సవాలు

**నిర్మల్ టౌన్ , సెప్టెంబర్ 3 ,( ప్రజాజ్యోతి ).**





నిర్మల్ జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ సంఘ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక సప్తాహ ఉత్సవాలు మంగళవారం రోజు మహాపూర్ణాహుతితో ముగిశాయి. ఈ సందర్భంగా యువ వేద పండితులు గాడిచర్ల గౌతమ్ శాస్త్రి,గాడిచర్ల రవిచంద్రశాస్త్రి ఆధ్వర్యంలో వినాయక విశేష ఆరాధనలు విశేష కార్యక్రమాలు వివిధ హవన కార్యక్రమాలను నిర్వహించారు.అట్టి హవన కార్యక్రమాలకు మంగళవారం శాస్త్రబద్ధంగా వేద మంత్రాలతో పూర్ణాహుతి జరిపారు. వినాయక విగ్రహ దాతగా సిర్గ.దుర్గ-రాఘవేంద్ర శర్మ దంపతులు ప్రతిరోజు పూజా కార్యక్రమాలను జరిపారు. అలాగే సప్తాహ ఉత్సవాల ముగింపు సందర్భంగా బ్రాహ్మణ బంధువులు చక్కటి అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గుణవంతురావు జోషి మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుంచి బ్రాహ్మణ యువజన సభ్యుల ద్వారా ఈ గణపతి ఉత్సవాలు నిర్వహించబడుతున్నాయని ఈ ఉత్సవాలకు బ్రాహ్మణ సంఘ పక్షాన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహించినందుకు యువజన సంఘ సభ్యులకు ఆయన ఆశీర్వచనపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా ప్రతిరోజు వినాయకునికి నివేదించిన లడ్డు ప్రసాదాన్ని వేలంలో ఓరుగంటి. పురుషోత్తం రావు గారు, ఓరుగంటి. విజయ్ కుమార్ గారు దక్కించుకోవడం అందరికీ సంతోషాన్ని కలిగించింది. ఈ కార్యక్రమం లో బ్రాహ్మణ యూత్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, , సిర్గ.రాఘవేంద్ర, హిమకర్,గౌతమ్ శాస్త్రి, దత్తాత్రేయ, మనోజ్,రవిచంద్ర శాస్త్రి, సాయి దేశ్ పాండే,ప్రశాంత్, చైతన్య, ప్రహల్లద్ శర్మ, బ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోశాధికారి,సెక్రటరీ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రముఖ వైద్యుడు కళ్లెం వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు.



**ఆదిలాబాద్ టౌన్. సెప్టెంబర్ 3(ప్రజా జ్యోతి )**

అదిలాబాద్ పట్టణంలో ప్రముఖ వైద్యుడు డాక్టర్ కళ్లెం వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం నిరుపేద మహిళలకు ఉచితంగా గ్యాస్ స్టవ్ల పంపిణీ చేశారు. బుధవారం భుక్తాపూర్ లోని తన హాస్పిటల్ లో కేక్ కట్ చేసి, పేద మహిళలను దృష్టిలో ఉంచుకొని 70 మంది నిరుపేద మహిళలకు గ్యాస్ స్టవ్ల పంపిణీ చేశారు. తన సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా అతి తక్కువ రుసుముతో నిరుపేదలకు వైద్య చికిత్సలు అందిస్తున్నారు. పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు కళ్లెం భూమారెడ్డి- జయశ్రీ, సతీమణి డాక్టర్ జీవిత, పిల్లలు, తాజా మాజీ కౌన్సిలర్లు ఆకుల ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పత్తి పంట

## సుంకం తగ్గింపు ఉపసంహరించాలి

**ఖానాపూర్ సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి )**



పత్తి పంటపై కేంద్ర ప్రభుత్వం 11% సుంకాలను తగ్గించిన దానికి నిరసన తెలిపి విరమించుకోవాలంటూ ఖానాపూర్ మండల కేంద్రంలో సంయుక్త కిసాన్ మోర్చే జాతీయ కమిటీ పిలుపు ఎమ్మార్వో సుజాతకు వినతిపత్రం బుధవారం అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో అందజేశారు అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నంది రామయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మోడీ ఆగస్టు 15 న రైతులను ఆదుకుంటామని చెప్పారు కానీ పత్తి రైతులకు పత్తికి దిగుమతి సుంకాలను తగ్గిస్తూ మన దేశ రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారు మద్దతు ధర ఎం ఎస్ పి స్వామినాథ కమిషన్ల అమలు చేస్తానని చెప్పిన ప్రభుత్వం మరిచిపోయి సుంకాలను తగ్గించడం అంటేనే రైతు నడ్డి విరగగొట్టడమే అన్నారు రైతు రుణమాఫీ చేయవలసిన ప్రభుత్వాలు సకాలంలో చేయడం లేదన్నారు కల్తీ మందులు విత్తనాలు అరికట్టకపోవడంతో రైతులు నిత్యం ఆత్మహత్య చేసుకుంటున్నారు విత్తనాలు ఎరువులు పురుగుల మందు ప్రభుత్వం అందించి సబ్సిడీలు ఇవ్వాలని పత్తికి క్వింటాల్ కు 10వెల మద్దతు ధర డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో దుర్గం నూతన్ కుమార్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డాకురి తిరుపతి జిల్లా అధ్యక్షుడు వ్యవసాయ కార్మిక సంఘం భూక్య రమేష్ నాగేలి నర్సయ్య గోరె బాయ్ నాయకులు బొమ్మరేణి నర్సయ్య ఖానాపూర్ మండల నాయకులు సుంచుల నారాయణ పిట్టల బీమేష్ రాంపల్లి రాజేష్ గంగాధర భూమన్న తదితరులు పాల్గొన్నారు

# రాజుర చెరువు గండి పూడ్చివేత



**ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 3 (ప్రజాజ్యోతి )**

ఖానాపూర్ మండలంలోని రాజుర గ్రామంలో గల పెద్ద చెరువుకు గండి పడింది ఈ విషయాన్ని రెవెన్యూ అధికారి సుజాతకు గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో స్పందించి వెంటనే బుధవారం గండి పూడ్చివేశారు సంబంధిత ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ సంతోష్ పంచాయతి సెక్రటరీ రాణి గ్రామీణ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ గ్రామ తాజా మాజీ సర్పంచ్ చిన్నం రవి గ్రామపంచాయతీ సిబ్బంది చెరువుకు తాత్కాలికంగా గండి మరమ్మతులు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఈ సంఘటన చోటుచేసుకుంది రానున్న రోజుల్లో పెద్ద చెరువుకు పూర్తిస్థాయిలో పటిష్టమైన మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరారు.

# బిఎస్ ఎన్ ఎల్ సిజీఎం ని కలి సిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జా దవ్

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 3, (ప్రజా జ్యోతి)



బోథ్ నియోజకవర్గంలోని మా రు మూల ప్రాంతాల్లో నెట్వర్క్ సమస్యలపై బుధవారం హైద రాబాద్ లోని బిఎస్ ఎన్ ఎల్ సిజిఎంని బోథ్ ఎమ్మెల్యే అని ల్ జాదవ్ కలిశారు. ఈ సంద ర్భంగా బోథ్ నియోజకవర్గం లోని ఆయా మండలాల్లో గల మారుమూల గిరిజన ప్రాంతా ల్లో నెట్వర్క్ లేక అవస్థలు ప డుతున్నారని, నియోజకవర్గం లోని ఆయా గ్రామాల్లో నెట్వర్క్ లు లేని ప్రాంతాల్లో నూతన ట వర్లు ఏర్పాటు చేయాలని, నె ట్వర్క్ ఉన్న గిరిజన ప్రాంతాల్లో టవర్లు సాంకేతిక లోపాల వల్ల నెట్వర్క్ సమస్యలు ఏర్పడు తున్నాయని, కొన్ని టవర్లకు వి ద్యుత్తు సౌకర్యం లేకపోవడం పై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిజిఎం సాను కూలంగాస్పందించి కచ్చితంగా నెట్వర్క్ లు ఏర్పాటు చేస్తా మ ని తెలిపారు.

# ధూంధాం కళాకారున్ని పరామార్శించిన డీసీసీ అధ్యక్షులు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 3 ,( ప్రజాజ్యోతి ).**

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ధూంధాం కళాకారుడు దరువు భోజన్న తండ్రి టేకులపల్లి పెద్దన్న గత నెల 27న అనారోగ్య కారణంగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు కూచడి శ్రీహరీ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబనికి అండగా ఉంటామని అన్నారు. వారి వెంట వ్యక్తిగత సహాయకులు గాజుల రవి,గండి రామన్న ఆలయ చెర్మన్,మాజీ జడ్పీటీసీ బొల్లోజీ నర్షయ్య,మాజీ సర్పంచ్ నర్సరెడ్డి, రేషన్ డీలర్ సంఘం అధ్యక్షులు నారాయణ రెడ్డి, స్వర్ణ ప్రాజెక్టు చైర్మన్ ఓలత్రి నారాయణరెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు బజార్ నర్సయ్య,జెండా గల్లీ కాలనీ సభ్యులు సామల భూమేష్, కూనపులి నరేష్ తదితరులు ఉన్నారు.



# ఓటరు జాబితాలో పేర్లు తారు మారు

## నలుగురిపై కేసు నమోదు


## ఆర్ ఐ హుస్సేన్ సస్పెన్షన్

## తహసిల్దార్ మెడకు బిగి సు కుంటున్న ఉచ్చు

## ముందస్తు బెయిల్ కోసం తహ సిల్దార్ ప్రయత్నాలు...?


**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 3, (ప్రజా జ్యోతి)**

అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో ఇటీవల వెలుగులోకి వచ్చిన ఓటరు జాబితాలోని పేర్ల తారుమారు కేసు ఇచ్చోడ తహసిల్దార్ మెడ కు ఉచ్చు బిగిసుకుంటుంది. ఈ పేర్లు జాబితాలో తారు మా రు కు సూత్రధారి తహసీల్దారుగా పలువురు



8884 | ఎ.సి -పి.ఎస్ - వరుస సంఖ్య. : 8 - 137 - 80
ఓటరు పేరు :వనితా
భర్త పేరు :సుబాశ్ కదం
వయస్సు :42 లింగము :F
ఇంటి నెంబర్. :7-166/2
ఎపిక్ ZXM0201426

భావిస్తున్నారు. ఇ ప్పటికే పోలీసులు ఓటరు జా బితా లో పేర్లు మార్చిన నలు గురిపై కేసు నమోదు చేయగా తహసిల్దార్ పై కూడా కేసు న మోదుకు ప్రయత్నాలు జరుగు తున్నట్టు తెలుస్తోంది. అయితే తహసిల్దార్ సత్యనారాయణ ముందస్తుబేయిలు కోసం దీర్ఘ కాలిక సెలవు పై వెళ్లి ప్రయత్నా లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల జిల్లా ఉన్నతాధికారు లు సైతం దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని పోలీ సులకు మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేర కు పోలీసులు రంగంలోకి దిగి ఈ ఓటరు జాబితాలోని పేర్ల తారుమారు పై పూర్తిస్థాయి వి చారణ జరుపుతున్నారు. ఇటీ వల ఇచ్చోడ తహసిల్దార్ కా ర్యాలయంలో పనిచేస్తున్న ఆర్ ఐ హుస్సేన్ తోపాటు ఇందుకు పాల్పడ్డ మీ సేవ కేంద్రం లోని ఒక ఉద్యోగి కాదు ధన్ రాజ్ తో పాటు అందుకు



8883 | ఎ.సి -పి.ఎస్ - వరుస సంఖ్య. : 8 - 137 - 800
ఓటరు పేరు :సుభాష్
తండ్రి పేరు :ఉత్తం రావ్
వయస్సు :47 లింగము :M
ఇంటి నెంబర్. :7-166/2
ఎపిక్ ZXM1535764

సహకరించిన పలువురు యువకులు కాదు విశాల్, సిందె అచ్యుత్ ల పై కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు ఆ నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు సైతం తర లించారు. అయితే ఇందులో తహసిల్దార్ ప్రమేయం కూడా ఉన్నట్లుగా పోలీసులు భావి స్తున్నారు. ఆయనపై కూడా కేసు నమోదు చేసే అవకాశా లు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆ తహసిల్దార్ దీర్ఘకా లిక సెలవు పై వెళ్లినట్లు సమా చారం. అయితే ఆయనపై కూ డా కేసు నమోదుకు పోలీసులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇచ్చోడ మండలంలోని అడే గామా (బి) గ్రామానికి చెందిన కదం సుభాష్ ఆయన సతీ మణి కదం కవిత ల పేర్లు అడె గామా (బి) ఓటర్ జాబితా నుంచి వారికి తెలియకుండా ఫోర్జరీ సంతకాలతో గుట్టు చ ప్పుడు కాకుండా ఇచ్చోడ ఓటరు జాబితా లోకి మార్చా రు. ఈ మేరకు బాధితుడు జి ల్లా ఎస్పీని, జిల్లా కలెక్టర్ ను సంప్రదించాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు ఇచ్చోడ సిఐ కేసు నమోదు చేసి నలుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తర లించారు. ఈ కేసు పై ఇంకా ద ర్యాప్తు జరుగుతోంది. ఇందులో తాసిల్దార్ ప్రమేయం కూడా ఉ న్నట్లు స్పష్టమవుతోంది. ఆ త హసిల్దార్ పై కూడా కేసునమో దుకు ప్రయత్నాలు జరుగు తు న్నట్లు తెలుస్తోంది. ఈ విష యం తెలుసుకున్న తహసిల్దార్ దీర్ఘకాలిక సెలవు పై వెళ్లి ముం దస్తు బెయిల్ కోసం తీవ్ర ప్రయ త్నాలు చేస్తున్నట్లు సమాచా రం. ఇటీవల ఆదిలాబాద్ ఆర్డి ఓ కూడా దీనిపై ఇచ్చోడకు వచ్చి తహసిల్దార్ కార్యాల యంలో పూర్తిస్థాయి విచారణ జరిపినట్లు తెలుస్తోంది. ఇచ్చో డ తహసిల్దార్ కు ఈ ఓటర్ జా బితా పేర్ల మార్పు ఉచ్చు బిగు సు కుంటుంది. ఆయన పై కూ డా సస్పెన్షన్ వేటు వేసే అవకా శాలు కనిపిస్తున్నాయి. ఇప్పటి కే ఆర్ఐ హుస్సేన్ పై సస్పెన్షన్ వేటు వేశారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

## ముందస్తు అనుమతులు లే కుండా ప్రజా బహిరంగ కార్య క్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం

## ఈనెల 30 తారీఖు వరకు నిబంధనలు

## నిబంధనలు ఉల్లంఘించిన వా రిపై కఠిన చర్యలు

## ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 3, (ప్రజా జ్యోతి)**

శాంతి భద్రతల పరిరక్షణ దృ ష్ట్యా జిల్లాలో ఎలాంటి అసాం ఘిక కార్యక్రమాలు, అవాంఛనీ య సంఘటనలు చోటు చేసు కోకుండా, ముందస్తు జాగ్రత్త చ ర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణం భంగం కాకుండా, సవ్యంగా కొన సాగిం చడానికి సెప్టెంబర్ 30 వ తారీ కు వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉం టుందని జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపీఎస్ తెలియజే శా రు. ఈ మేరకు స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేస్తూ వివ రాలను వెల్లడించారు. ఈ సం దర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడు తూ 30 పోలీస్ ఆక్ట్ – 1861 అ




మల్లో ఉన్నందున జిల్లాలో డి ఎస్పి లేదా ఆ పై స్థాయి అధికా రుల నుండి ముందస్తు అను మతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్ర జలు గుమిగూడి ఉండే విధం గా కార్యక్రమాలు నిర్వహించ రాదని, సన్నాహాలు చేయరా దని తెలిపారు. నిషేధిత ఆ యుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డ కర్రలు, తుపాకులు, పే లుడు పదార్థాలు, దురుద్దేశం తో నేరాలను ఉసిగొలిపేటటు వంటి ఆయుధాలు కలిగి ఉం డరాదని తెలిపారు. ప్రజా జీవ నానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తిగా నిషేధించబ డ్డాయని తెలిపారు. అధిక శ బ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వం టివి వాటికి అనుమతులు లేవ ని తెలిపారు. ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించ బడ్డాయ ని సూచించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవ రైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతా రని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పని స రిగా ప్రతి ఒక్కరు పాటించాల ని తెలిపారు. ఎలాంటి కార్యక్ర మాలు నిర్వహించాలన్న ముం దస్తుగా దరఖాస్తు చేసుకొని అ నుమతులను పొందాలని సూ చించారు. నిబంధనలను అతి క్రమించి ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబ డతాయని హెచ్చరించారు.

# ప్రజల్లో కేసీఆర్ పై చర్చ జరిగేందుకే మాజీ ఎమ్మెల్సీ కవిత రాజీనామా ఓ డ్రామా

## కాళేశ్వరం అవినీతిపై ధర్నాలు విడ్డురం

## వరద ప్రభావిత ప్రాంతాల్ని ఆదుకుంటాం

## విలేకర్ల సమావేశంలో ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి

**ఖానాపూర్ సెప్టెంబర్ 3( ప్రజా జ్యోతి)**

తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభావం పడిపోయిందని కెసిఆర్ పై ప్రజల్లో చర్చ జరిగేందుకే కల్వకుంట్ల కవిత రాజీనామాఒక డ్రామా అని కల్వకుంట్ల కుటుంబంలో జరిగిన అంశాన్ని ప్రజల్లో పార్టీ పరంగా చర్చించే విధంగా కవిత వ్యవహరిస్తుందని ఖానాపూర్ శాసనసభ్యులు బొజ్జు పటేల్ ఆరోపించారు గత రెండు రోజులుగా ఖానాపూర్ పెంబి మండలాలవరద ప్రాంతాల్లో పర్యటించిన సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కవిత పార్టీ సస్పెండ్ నామా మాత్రంగా కారు గుర్తు లేకుండా లెటర్ ప్యాడ్ లో పంపడంలో అంతర్యం ఏమిటని, గతంలో ఈటల రాజేందర్ ను సస్పెండ్ చేసినప్పుడు పగటిబందిగా చేసిన పద్ధతిని మర్చిపోయారా అన్నారు అసెంబ్లీ సాక్షిగా కాళేశ్వరం పై అవినీతి జరిగిందని బలంగా చర్చ జరిపితె సిగ్గు లేకుండా ధర్నా ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు పార్టికి రాజీనామా చేసిన కవితే బహిరంగంగా ప్రెస్మీట్లో కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఒప్పుకుందని గుర్తు చేశారు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదల వల్ల ఖానాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని గ్రామాల్లో పర్యటించి పంట నష్టపోయిన రైతులను గ్రామాల్లో కోతకు గురైన రోడ్లు డ్రైనేజీలు శిథిలమైన గృహాలను పూర్తిగా పరిశీలించామని అన్నారు ఈ మేరకు అన్ని మండలాల మండల స్థాయి ఎమ్మార్వో ఎంపీడీవో ఇరిగేషన్ ఆర్ అండ్ బి మున్సిపల్ అధికారులతో రివ్యూ ఏర్పాటు చేసి నష్టపోయిన అంచనాలను పూర్తిచేసి ప్రతిపాదనలు పంపాలనిఆదేశించామన్నారు నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ మేరకు ఇప్పటికే సంబంధిత మంత్రులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సైతం తెలపడం జరిగిందని అన్నారు ప్రస్తుతం తాత్కాలిక



మరమ్మతులు చేసి వర్షప్రభావం పూర్తిస్థాయిలో తగ్గి వాతావరణం సద్దుమణిగాక శాశ్వత పనులకు పూనుకుంటామని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తెలిపారు ఈ సమావేశంలో మండల పట్టణ పార్టీ అధ్యక్షులు ధోనికని దయానంద్ నిమ్మల రమేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ పడగల భూషణ్ పిఎసిఎస్ చైర్మన్ అమంద శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్లు అంకం రాజేందర్ రాజుర సత్యం పార్టీ సీనియర్ నాయకులు కడార్ల గంగా నర్సయ్య జంగిల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ కు ఆధార్ కేంద్రం మంజూరు

## ఎంపీడీవో చిక్యాల రత్నాకర్ రావు

ఖానాపూర్ సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి)

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు కొత్తగా ఆధార్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని ఎంపీడీవోచిక్యాల రత్నాకర్ రావు తెలిపారు. ప్రస్తుతం కడెంలో కొనసాగుతున్న ఆధార్ కేంద్రాన్ని ఖానాపూర్లో నూతనంగా కేంద్రం మంజూరయ్యే వరకు , కడెం కేంద్రాన్ని ఖానాపూర్లో తాత్కాలికంగా ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయం ప్రక్కనే గల ఇందిరమ్మ మోడల్ హౌస్ లో దీనిని గురువారం నుంచి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఆధార్ చేర్పులు మార్పులు కొత్త వాటిని పొందేందుకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు



# గణపతి మండపాల వద్ద పేకా ట ఆడినా, కేటీ తీసినా, అసాం ఘిక కార్యకలాపాలు నిర్వహిం చిన కఠినా చర్యలు

రెండు రోజుల్లో మూడు కేసులు

పట్టణంలో 20 మంది పేకాట రాయుళ్ల అరెస్టు

మూడు కేసుల్లో పేకాట ముక్క లు,13 మొబైల్ ఫోన్లు, ఒక కా రు, ఐదు మోటర్ సైకిళ్లు, రూ 82,120 /- నగదు స్వాధీనం

వన్ టౌన్, టూ టౌన్, మావల లో ఒక్కొక్క కేసు

అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే సెక్షన్ 152 బి ఎన్ ఎస్ ఎస్ ప్రకారం ఆర్డీఓకు సి ఫార్సు ఇళ్లు, భవనాలు సీజ్

అతిక్రమించిన గణపతి కమిటీ సభ్యులపై చర్యలు

ప్రతిరోజు మండపాలను పరిశీ లిస్తున్న సెక్టర్, క్లస్టర్ పోలీస్ అ ధికారులు

ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 3, (ప్రజా జ్యోతి)
గణపతి నవరాత్రి ఉత్సవాల ను ప్రశాంత వాతావరణంలో కమిటీ సభ్యులు నిర్వహించు కోవాలని ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ కూ డదని ఆదిలాబాద్ డిఎస్పి ఎ ల్. జీవన్ రెడ్డి తెలిపారు. గత రాత్రి స్వస్తిక్ జిన్నింగ్ లో ఆది లాబాద్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఆకస్మిక దాడి చేయగా 9 మం ది పేకాట రాయుళ్లను అరెస్టు చేయడం జరిగిందని, వారి వద్ద నుండి పేకాట ముక్కలు ఒక కారు, ఐదు మోటర్ సైకిల్లు 8 మొబైల్ ఫోన్లను స్వాధీనం చే సుకోవడం జరిగిందని వారి వద్ద 53,590 నగదు లభించిం దని వారిపై టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపా రు. మంగళవారం మావల పో లీస్ స్టేషన్ పరిధిలో కైలాష్ న గర్ లో గణపతి మండల్ వద్ద ముగ్గురు పేకాట ఆడగా సంఘు టన స్థలంలో పట్టుకున్నట్టు తెలిపారు. వారి వద్ద నుండి ప దివేల రూపాయలు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చే సుకున్నట్లు తెలిపారు. ఆదిలా బాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టే షన్ పరిధిలో సోమవారం శాం తినగర్ లో గణపతి మండప పరిసర ప్రాంతం వద్ద పేకాట ఆ డుతుండగా 8 మంది పై కేసు నమోదు అయిందని, వారి వ ద్ద నుండి రూ 18,520/- నగ దు, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని ఒకటో ప ట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమో దు చేయడం జరిగిందని తెలి పారు. ఈ మూడు కేసుల లో గణపతి చందా పేరుతో, కేటీ పేరుతో, గణపతి మండపాల వద్ద అసాంఘిక కార్యకలాపా లకు పాల్పడుతున్నట్లు దర్యా ప్తులో తేలిందని తెలిపారు. ప్రతిరోజు మండపాల వద్ద క్లస్ట ర్, సెక్టర్ పోలీస్ అధికారులు పరిశీలిస్తూ ఉంటారని, జిల్లా పోలీస్ యంత్రాంగానికి పూర్తి సమాచారం అందుతుందని, అసాంఘిక కార్యకలాపాల ని యంత్రణ పకడ్బందీగా నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సూచనలిస్తూ అసాంఘిక కా ర్యకలాపాలను ప్రోత్సహిస్తున్న ఇళ్లు, భవనాల యజమాను లకు ఆర్డీవోకు సిఫార్సు చేసి, సెక్షన్ 152 బిఎన్ఎస్ఎస్ ప్ర కారం వారి ఇళ్ళను, భవనాల ను జప్తు చేయడం జరుగు తుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహించరాదని తెలిపారు. గణపతి నవరాత్రి ఉత్సవాల లో కమిటీ సభ్యులు అసాంఘి క కార్యకలాపాలకు పాల్పడిన యెడల వారిపై, గణపతి మం డపాల కమిటీ సభ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడ తాయని తెలిపారు. మండప కమిటీ సభ్యులు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పా ల్పడరాదని తెలియజేశారు. గ ణపతి నిమజ్జన ఉత్సవాలలో అధిక శబ్దం వచ్చే డీజే లకు అనుమతి లేదని స్పష్టం చేశా రు. కనులకు హాని చేసేటటు వంటి లేజర్ లైట్లు, డిస్కో లై ట్లు, పేపర్ చెల్లె యంత్రాలకు అనుమతులు లేవని తెలిపా రు.



# అవినీతి అక్రమాలకు అడ్డాగా మారిన ఇచ్చోడ తహసిల్దార్ కార్యాలయం

డబ్బులు ఇస్తే ఏదైనా పని చేస్తారు

కళ్యాణ లక్ష్మి అక్రమాలు ఊసే లేదు

నకిలీ ధృవ పత్రాల జారీ అడ్రస్ లేదు

ఒకరి భూములు మరొకరికి పట్టాలు

మాయమవుతున్న ప్రభుత్వ భూములు

ఏజెన్సీలో విచ్చలవిడిగా పట్టాలు

భూములు లేకున్నా పట్టా పాస్ బుక్కులు

అసైన్డ్ భూములపైఇష్టారాజ్యం

ఆదిలాబాద్ బ్యూరో,సెప్టెంబర్ 3, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ జిల్లా ఏజెన్సీ మం డల కేంద్రమైన ఇచ్చోడ తహసి ల్దార్ కార్యాలయం అక్రమాల కు అడ్డాగా మారింది. డబ్బులు ఇస్తే ఏదైనా పని చేస్తారు. ఒకరి భూమిని మరొకరికి పట్టాలు చే సి ఇస్తారు. నకిలీ నివాస ధ్రువ పత్రాలు సైతం ఇస్తారు. అగ్రవ ర్ణాల వారికి అణగారిన వర్గాల కులధ్రువ పత్రాలు కూడా ఇస్తా రు. భూములు లేని వారికి ప ట్టాలు చేసి ఇస్తారు. బినామీ క ల్యాణ లక్ష్మి, షాదీ ము బారక్ ఆర్థిక సహాయం చెక్కులు కూ డా ఇప్పిస్తారు. అర్హులు కాకు న్నా రేషన్ కార్డులు కూడా ఇ స్తారు. ఆ సైడ్ భూములను వారికి ఇష్టమొచ్చిన వారికి అ ప్పగిస్తారు. ప్రభుత్వ భూము లను సైతం ఇచ్చేస్తారు. ఇలా ఒకటి కాదు రెండు కాదు డ బ్బులు ఇస్తే ఏదైనా చేసి పెడ తారు. ఇది ఇచ్చోడ తహసిల్దా ర్ కార్యాలయం స్పెషాలిటీ. ఆ దిలాబాద్ జిల్లా ఇచ్చోడ మం డల కేంద్రంలోని తాసిల్దార్ కా ర్యాలయం అవినీతికి అడ్డాగా మారింది. తహసిల్దార్ కార్యా లయంలో విచ్చలవిడిగా అవి నీతి అక్రమాలు జరుగుతున్నా యి. ఉన్నతాధికారుల నిర్లక్ష్యం అసమర్థత వల్ల ఇక్కడ సిబ్బం ది ఆడిందే ఆట పాడిందే పాట గామారింది. ప్రభుత్వ భూము లను అప్పనంగా అప్పగిస్తు న్నారు. అసైన్డ్ భూముల లో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు న్నారు. సిబ్బంది చేతి వాటం ప్రదర్శించనిదే ఏపని జరగడం లేదనే ఆరోపణలు గుప్పు మం టున్నాయి. ఇటీవల జరిగిన ఘటనలే ఇందుకు నిదర్శనం గా నిలుస్తున్నాయి. గతంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం నిధులు అనేక మంది బినామీల పేరుతో కోట్లాది రూ పాయలు కాజేసిన ఘటనలు ఇక్కడే వెలుగు చూశాయి. ఇ వి మరిచిపోకముందే ఇంకా అ నేక అక్రమాలు వెలుగుచూస్తూ నే ఉన్నాయి. గత రెండేళ్ల క్రితం ఇదే కార్యాలయంలో ఒక వి ఆ ర్ ఓ తో పాటు ఒక వీఆర్ ఏ లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన విషయం కూడా విధిత మే. ఈ మధ్య కాలంలోనే ఇటీ వల నకిలీ నివాస ధ్రువపత్రాల ను జారీ చేయడం వల్ల ఇతర రాష్ట్రాల కు చెందిన అనేక మంది నకిలీ లు ఆర్మీలో ఉద్యో గాలు పొందిన విషయం తెలి సిందే. ఇటీవల ప్రభుత్వం కొ త్తగా ఏర్పాటు చేసిన భూ భా రతి పథకం రెవెన్యూ సదస్సు లలో భూ అక్రమాలు అనేకం వెలుగులోకి వచ్చాయి. ధరణి పోర్టల్ ద్వారా అనేకమంది రై తులు తమ భూములు మా యమయ్యాయని, తమ భూ ములు ఇతరులకు పట్టాలు చే సి ఇచ్చారని ఇలా అనేక అక్ర మాలు పై ఫిర్యాదులు ఇచ్చా రు. ఆ ఫిర్యాదులు పై ఇప్పటి వరకు ఎలాంటి స్పందనలు క నిపించడం లేదు. ఉన్నతాధి కారులలో ఏమాత్రం చలనం కూడా కనిపించడం లేదు. కనీ సం వాటి పై విచారణ కూడా ఇంతవరకు జరిగినట్టు దాఖ లాలు లేవు. ఆపై ఆపిల్ కు వె ళ్లాలని సమాధానాలు ఇస్తూ దాటవేస్తున్నారు. రెవెన్యూ అ ధికారులే ఇష్టారాజ్యంగా పట్టా లు చేసి ఆపై ఆప్పీలు కు వెళ్లా లని దాట వేసే సమాధానం ఇ వ్వడం పట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చోడలో వందలాది ఎకరాలు ప్రభుత్వ భూములు మాయ మై పోయా యి. ప్రస్తుతం ప్రభుత్వ కార్యా లయాలకు స్థలం లేకుండా పో యింది. అంతే కాకుండా అసైన్డ్ భూములలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అనేక మందికి చెందిన అసైన్డ్ భూ ములను ఇతరులకు కాసులు కురిపించిన వారికి పట్టాలు చే సి ఇచ్చేశారు. ఇవన్నీ ఇటీవల జరిగిన రెవెన్యూ సదస్సులలో వెలుగులోకి వచ్చాయి. కానీ వాటిపై ఇంతవరకు ఎలాంటి స్పందన లేదు. ఇచ్చోడ లో దా దాపు రెండు వేల ఎకరాల ప్ర భుత్వ భూమి మాయమైనట్లు తెలుస్తోంది. 118, 37 సర్వే నంబర్ల భూములు పూర్తిగా మాయమయ్యాయి. ఈ భూ ములకు నిజాం కాలం లో అ ప్పటి నిజాముద్దీన్ తండ్రి దస్త గిరి అనే వ్యక్తి యజమాని గా ఉన్నారు. అయితే ప్రస్తుతం ఆ యన గాని, ఆయన వారసులు గానీ ఇతరులు ఎవరూ లేక పో వడం వల్ల ఆ భూములను ప్రభుత్వం ఆధీనంలోకి తీసు కుంది. ఆ భూములు ఇప్పుడు మాయ మయ్యాయి. వందలా ది ఎకరాలు ఇతరుల కబ్జాలోకి వెళ్లిపోయాయి. ఇష్టారాజ్యంగా ఆ భూములకు పట్టాలు జారీ చేశారు. ఇతరులకు కబ్జాలు సై తం ఇచ్చేశారు. ప్రభుత్వం ఆధీ నంలోకి తీసుకున్న 118, 37 సర్వేనెంబర్ భూములు మ చ్చుకైనా కనిపించ కుండా పో యాయి. ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజ నేతరులకు పట్టాలు చే యడం నిషేధం ఉన్నప్పటికీ తహసిల్దార్ లు బరి తెగించి దర్జాగా గిరిజ నేతరులకు ప ట్టాలు చేసి ఇచ్చారు. అసలైన భూ యజమానులు వచ్చి నిల దీస్తే కోర్టుకు వెళ్ళండి అని స మాధానం చెప్పి చేతులు దు లుపుకుంటున్నారు. అనర్హులు దర్జాగా ఈ భూము లను పట్టా లు చేసుకొని అనుభ విస్తున్నా రు. ఆ భూములకు ఓనర్లు కూ డా అయిపోయారు. ఇచ్చోడ మండలం గుండాల గ్రామానికి చెందిన పలువురు రైతులు తా త ముత్తాతల నుండి వంశ పా రంపర్యంగా సాగు చేస్తూ వ స్తున్నారు. ఆ సైడ్ భూములు సైతం వారసులకు కాకుండా ఇ తరులకు పట్టాలు చేసి ఇచ్చా రనే ఆరోపణలు ఉన్నాయి. ఇ చ్చోడ మండలం లింగాపూర్ శివారం పరిధిలోని అసైన్డ్ భూ ములను కొందరు గుండాల గ్రా మానికి చెందిన రైతులు స్థాని కంగా జరుగు తున్న గొడవల వల్ల ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారు. ఆ భూములను కౌలు కు ఇచ్చి ఇతర ప్రాంతాలకు వె ళ్లి నివశి స్తున్నారు. అయితే ఇ దే అవకాశంగా భావించి ఆభూ ములను కౌలు చేస్తున్న రైతు ల కు పట్టాలు అధికారులు చేసి ఇచ్చేశారు. ఆ భూ యజ మా నులు ఇటీవల జిల్లా



కలెక్టర్ కు ఇతర జిల్లా అధికారులకు ఫి ర్యాదులు సమర్పించి వేడుకు న్నప్పటికీ ఫలితం దక్కలేదు. ప్రస్తుతం వారు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. కొందరికి భూములు లేకున్న ప్పటికీ ఇ తరుల అసైన్డ్ భూముల పేర్లపై సర్వే నంబర్ లపై పట్టాలు జా రీ చేశారు. వారు ఇప్పుడు భూ మి లేకున్నా ఈ పట్టాలు పై ప్ర భుత్వమిచ్చే పెట్టుబడి ఆర్థిక సహాయం రైతు బంధును అను భ విస్తున్నారు. ఈ భూములు, రెవెన్యూ శాఖ పూర్తిగా జిల్లా కలెక్టర్ చేతిలో ఉన్నప్పటికీ అందులో జరుగుతున్న అక్ర మాలు పై దృష్టి సారించక పో వడం గమనార్హం. ఇచ్చోడ మండలంలోని గుబ్బ గ్రామ శివారంలో ఉన్న 11వ సర్వే నంబర్ లో భూమి పూర్తిగా అ న్యాక్రాంతం అయింది. ఈ భూ మిలో అప్పటి పేదలకు సాగు చేసుకోవడం కోసం ప్రభుత్వం పట్టాలు చేసి ఇచ్చింది. అయి తే ఈ భూములు ప్రస్తుతం ఇ తరుల చేతుల్లోకి వెళ్లిపోయా యి. ఈ భూములను విచ్చల విడిగా విక్రయించు కుంటున్నా రు. ఈ భూములపై క్రయ వి క్రయాలు జరగడం నిషేధం ఉ న్నప్పటికీ బహిరంగంగా విక్ర యాలు జరుపు తున్నారు. లే అవుట్లు వేసి ప్లాట్ ల రూపం లో అమ్ముకుంటున్నారు. ప్ర భుత్వం తమ ఆధీనంలోకి తీ సుకున్న 118, 37 సర్వే నంబర్ లో ఉన్న ప్రభుత్వ భూముల ను, అసైన్డ్ భూములను ప్లాట్ ల రూపంలో విక్ర యించుకుం టున్నా అధికారులు అటు వై పు కన్నెత్తి చూడ లేకపో తు న్నారు.



# యూరియా కోసం రైతన్నల కష్టాలు




**నార్నూర్ సెప్టెంబర్ 03(ప్రజా జ్యోతి)**

వాన కాలం పంటలు వేసిన రైతులు యూరియా కోసం తిప్పలు పడుతున్నారు.లిమీ ఒక్క సంచి కోసం గంటలు రోజుల తరబడి పడిగాపులు కాస్తున్న లభించకపోవడంతో నార్నూర్ మండలంలోని పీఏసీఎస్ కార్యాలయానికి ఉదయం నుంచే ప్రతి గ్రామాలనుంచి వందలాది మంది రైతులు వచ్చి యూరియా కోసం బారి వర్షంలోనూ క్యూ లైన్ లో వేచి ఉండటం తో రైతులకు మద్దత్తు తెలిపినబిజెపి మండల అధ్యక్షులు భిక్కు రాథోడ్వారు మాట్లాడుతూ యాబై కిలోమీటర్ల దురలనుంచి వచ్చి కూడా రైతులకు యూరియా అందడం లేదు ఒక్కొక్కరికి అయిదు యూరియా బస్తాలను అందించాలని కోరారు.... రైతులకు యూరియా అందించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు కేంద్ర లో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతుల కష్టాలను చూసి యూరియా ఒక్క బస్తానురూపాయలకే అందిస్తున్నది రేవంత్ రెడ్డి తెచ్చిన యాభై వేల మెట్రిక్ టన్నుల యూరియాఎక్కడ%శ్రీ%ల్లిందని విమర్శించార%ళి %వారం రోజులలో ప్రతి రైతుకి యూరియా అందించకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు భిక్కు రాథోడ్ వారివెంట జిల్లా కార్యవర్గ సభ్యులు చాటుర్కర్ ప్రకాష్ నాయకులూ బర్కుంభే సావన్ అనిల్ నాయక్ శంకర్ మహారాజ్ ఉత్తమ్ మహా

## గిరిజనాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు..ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేలు.

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 3 ,( ప్రజాజ్యోతి ).**



నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం లో గిరిజనాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 17 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి 12 కోట్ల 50 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. జి. వో. నెం. 240 ప్రకారం ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేసిందన్నారు.తరోడా తండా టూ తరోడా టూ ఎడ్ బిడ్ తండా వరకు 10 కిలోమీటర్ల రోడ్ నిర్మాణానికి 5 కోట్ల 80 లక్షల రూపాయలు, రువ్వి తండా టూ ముధోల్ ఎన్. హెచ్. 161వరకు 7.50 కిలోమీటర్ల రోడ్ నిర్మాణానికి 6కోట్ల 70 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు చెప్పారు. త్వరలో పనులు ప్రారంభం అవుతాయని నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు.

## చెంచులకు ఇందిరమ్మ ఇళ్లు కే టాయించాలి

**కడెం,సెప్టెంబర్ 3(ప్రజా జ్యోతి)**

మండలంలోని లింగాపూర్ గ్రామంలో నివాసముంటున్న చెంచు గిరిజనులకు,ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయ కుడు రాజేష్ డిమాండ్ చేశా రు. చెంచు తెగలకు చెందిన గిరిజనులతో



కలిసి బుధవారం తహసిల్దార్ ప్రభాకర్ కు విన తి పత్రం సమర్పించారు.ఈ సంద ర్భంగా రాజేష్ మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా ఇక్క డే నివాసం ఉంటున్న వారికి ఇళ్లు లేకపోవడం దురదృష్ట క రమని అన్నారు. వెంటనే ప్రభు త్వం వారికి స్థలం తో పాటు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించా లని కోరారు.

# సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకి వినతి

**కడెం,సెప్టెంబర్ 3(ప్రజా జ్యోతి)**

గత కొంతకాలంగా ఎదుర్కొం టున్న సమస్యలు పరిష్కరిం చాలని మండలం లోని కొండు కూర్ గ్రామస్తులు ఖానాపూర్ ఎమ్మెల్యే వేద్మ బొజ్జుపటేల్ కు విన్నవించారు.మండలంలోని కొండుకూర్ గ్రామంలో నూత నంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లకి వెళ్లే దారి, అదే దారిలో పలు ఆలయాలు, పొలంకి వెళ్లే దారి చెరువు, బతుకమ్మ ఘా ట్, స్మశాన వాటికలకు వెళ్లే దా రిలో విద్యుత్ సౌకర్యం తది త ర సమస్యలకు పరిష్కారం లేకపోవడంతో ఇందిరమ్మ లబ్ధి దారులు, ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని వా రు పేర్కొన్నారు. బుధవారం క డెంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ని కలిసి గ్రామస్తులు వినతి ప త్రం ఇచ్చి సమస్యలని పరిష్క రి%శీ%చాలని కోరారు. ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సానుకూలంగా స్పందించి విధ్యుత్ అధికారు లతో మాట్లాడి



సమస్య పరిష్క రిస్తానని వారికి హామీ ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పొద్దు టూ రి సతీష్ రెడ్డి, మాజీ వైస్ ఎం పీపీ సంతోష్ రెడ్డి, రాజన్న, శ్రీని వాస్ ,సత్యంచారి, నాగరాజు తదితరులు ఉన్నారు.

## ఈనెల 6నాడే వినాయక నిమజ్జనం

**నిర్మల్ వైదిక బ్రాహ్మణ సంఘ నిర్ణయం.**

**నిర్మల్ టౌన్ ,సెప్టెంబర్ 3 ,( ప్రజాజ్యోతి ).**



నిర్మల్ జిల్లాలో ఈ సంవత్సరం వినాయక నిమజ్జనం ఈనెల 6వ తారీకు నే నిర్వహించాలని నిర్మల్ వైదిక బ్రాహ్మణ సంఘం పెద్దలు ఓరుగంటి గుణవంత్ రావు జోషి అన్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రజాజ్యోతి తో మాట్లాడుతూ ఈనెల 7న సంపూర్ణ చంద్ర గ్రహణం కారణంగ నిమజ్జనం ఎప్పుడు నిర్వహించాలని ప్రజలు సందిగ్ధంలో ఉండటంవల్ల నిర్మల్ కు వైదిక బ్రాహ్మణులు అందరూ పెద్దలు ఓరుగంటి గుణవంత్ రావు సమక్షంలో నిర్ణయం తీసుకొని ఈ నెల 6నే వినాయక ఉత్తరపూజలు నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. శనివారం రాత్రి 12గంటల నుండి ఆదివారం రోజున ఉదయం 6గంటల వరకు నిమజ్జనం చేసిన గ్రహణ వేధ (శూల) ఉండదు అని కావున అది గమనించి ఆచరించవలెనని ఆయన తెలిపారు. ఆదివారం రాత్రి సంభవించే చంద్ర గ్రహణం నిమజ్జనానికి అడ్డుకాదని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్ర దేవాదాయ శాఖ కూడ 6రోజున అనంత చతుర్దశి రోజుననే నిమజ్జనం నిర్వహించాలని ఉత్తర్వులు ఇచ్చినట్లు ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఓరుగంటి గుణవంత్ రావు, ఇందూర్తి ఆచార్య కళ్యాణ్, సిర్గ. రాఘువేంద్ర శర్మ, దత్తాత్రేయ, గౌతమ్ శాస్త్రి, రవిచ ంద్ర శాస్త్రి,ప్రశాంత్, కిరణ్, హిమకర్, బ్రాహ్మణులు.పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

లోకేశ్వరం సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి) గత వారం రోజుల రోజుల క్రితం అధిక వర్షాలు కురవడం వలన ముధోల్ నియోజకవర్గంలోని బాసర తానూర్ బైసా కుంటాల లోకేశ్వరం తదితర మండలాలలో సోయా పత్తి బాగా నష్టపోయిందని ప్రభుత్వం వెంటనే సర్వే జరిపి ఎకరానికి 30 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం రోజున బాసర మండలంలోని ముంపుకు గురైన పంట పొలాలను స్థానిక తహసిల్దార్ పవన్ చంద్ర తో కలిసి ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ఎన్నడు లేని విధంగా వర్షాలు కురిసినందున రైతులతో పాటు పెంకుటిల్లు సైతం కూలిపోయాయని తక్షణ సహాయం కింద నిధులు మంజూరు చేసి ప్రజలను ఆదుకోవాల్సిన అవసరం మనపై ఉందని ఆయన ప్రభుత్వానికి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కు విజ్ఞప్తి చేశారు ఎమ్మెల్యే వెంటా స్థానిక బిజెపి కార్యకర్తలు తదితరులున్నారు



## మహిళలను వేధిస్తున్న ముగ్గు రు ఆకతాయిల పై కేసులు

మహిళల సురక్ష తే ప్రధాన ల క్ష్యం

మహిళలను వేధిస్తూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ ముగ్గు రు

గణపతి నవరాత్రి ఉత్సవాల లో మహిళల భద్రత కై షీ టీం స్పెషల్ ఆపరేషన్

రెండు రోజుల్లో మహిళలను వే ధించిన ముగ్గురిపై ఒకటో పట్ట ణ పోలీస్ స్టేషన్ లో కేసులు

ఆదిలాబాద్ షీ టీం ఇన్చార్జ్ ఏఎస్ఐ బి సుశీల

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 3, (ప్రజా జ్యోతి)

మహిళల సురక్షిత ప్రధాన ల క్ష్యంగా షీ టీం పని చేస్తుందని, గణపతి నవరాత్రి ఉత్సవాల లో మహిళల భద్రత కై షీ టీం స్పెషల్ ఆపరేషన్ నిర్వహిస్తూ మహిళలను వేధిస్తున్న ముగ్గు రిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకో వడం జరిగిందని, రెండు రోజు ల్లో మహిళలను వేధించిన ము గ్గురు ఆకతాయిలపై ఒకటో ప ట్టణ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేయడం జరిగిందని ఆదిలాబాద్ షీ టీం ఇంచార్జ్ ఏఎస్ఐ పి. సుశీల తెలిపారు. ఆదిలాబాద్ లోని ఖానాపూర్ కు చెందిన బబ్లు, బొక్కల గూ డకు చెందిన అవాజ్, కుమ్మరి వాడకు చెందిన సంతోష్ లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ట్లు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో మహిళల రక్షణ, భద్ర త ప్రధాన లక్ష్యంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదే శాల మేరకు ఆదిలాబాద్ షీ టీం అప్రమత్తతతో ఉంటూ వి ధులు నిర్వర్తిస్తుందని షీటీం ఇ న్చార్జ్ ఏఎస్ఐ బి.సుశీల తెలి పారు. ముఖ్యంగా గణపతి న వరాత్రి ఉత్సవాలలో రాత్రి స మయాలలో మహిళ ల వేధిం పులను నియంత్రించడానికి షీ టీం బృందాలు అందు బాటు లో ఉంటూ ప్రజలలో మమేక మై తిరుగుతూ ఉంటారని, ఈ సందర్భంలో గత రెండు రోజు లలో ఆదిలాబాద్ ఒకటవ ప ట్టణ పోలీస్ స్టేషన్ పరిధి లో గణపతి నవరాత్రి ఉత్సవాల ను తిలకించడానికి వేలాది మంది ప్రజలు రాగా అందులో ఆకతాయిలు మహిళలను వే ధిస్తూ రెడ్ హ్యాండెడ్ గా సం ఘటనా స్థలంలో పట్టు బడ్డార ని తెలిపారు. నిందితులు వా హనాలపై తిరుగుతూ ఒకస్థ లంలో ఉండి మహిళల పై వే ధింపులు, వికృతి చేష్టలు చే స్తూ రెడ్ హ్యాండెడ్ గా పట్టు బ డడం జరిగిందని తెలిపారు. ఇ లాంటి వాటిని అడ్డుకోవడం కో సమే ప్రత్యేకంగా షీటీంబృందం అప్రమత్తతతో ఉంటుందని తె లిపారు. మహిళలను వేధిస్తు న్న ఆక తాయిలపై ప్రత్యేక దృ ష్టి సారి స్తూ పట్టణంలో షీ టీం బృందం రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో ఉంటూ మహిళల భద్రత కై పాటు పడుతుందని తెలిపారు. మహిళలు ఎలాంటి అత్యవసర సమయంలో నైనా డయల్ 100 లేదా ఆదిలాబా ద్ షీటీం నెంబర్ 87126599 53 నెంబర్ కి సంప్రదించ వచ్చు ని సూచించారు. ఆదిలాబాద్ షీ టీం అతివల రక్షణకై అహ ర్నిశలు పాటు పడుతుందని తె లిపారు. ఈ స్పెషల్ ఆపరేషన్ లో షీటీం బృంద సభ్యులు హె డ్ కాని స్టేబుల్ వాణిశ్రీ, సిబ్బం ది మహేష్, రోహిణి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



# బాలల హక్కుల పరిరక్షణ, భద్రతకు ప్రాధాన్యతనివ్వాలి

## జూనియర్ సివిల్ జడ్జి పొన్న పల్లి మౌనిక

ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 2, (ప్రజా జ్యోతి)

బాలల హక్కుల పరిరక్షణ, బా లల భద్రతకు అత్యంత ప్రాధా న్యత ఇవ్వాలని జూనియర్ సి విల్ జడ్జ్ పొన్నపల్లి మౌనిక అ న్నారు. మంగళవారం ఆదిలా బాద్ జిల్లా డబ్ల్యు.సి.డి., ఎస్ సి. శాఖ ఆధ్వర్యంలో ఉట్నూర్ డివిజనల్ పరిధిలోని అన్ని యాజమాన్యాలకు సంబంధం చిన ఉపాధ్యాయులకు పి. ఎం ఆర్.సి. భవనంలో ఏర్పాటు చే సిన 2 రోజుల శిక్షణ కార్యక్ర మాన్ని సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, ఎ.ఎస్.పి. కాజల్ సింగ్ లతో కలిసి జ్యోతి ప్రజ్వ లన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ బాలల భ ద్రతకు చేపట్టవలసిన అంశా లు, ఫోక్సోచట్టం ప్రాధాన్యతను శిక్షణ తరగతులలో ఉపాధ్యా యులు తెలుసుకోవాలని, 18 సంవత్సరాల లోపు వయసు గల బాలబాలికలు ఈ చట్టం పరిధిలోకి వస్తారని తెలిపారు. బాల్యం దశలోనే లైంగిక వేధిం పులు, శారీరక సంబంధాలు, గుడ్ టచ్ - బాడ్ టచ్ వంటి అంశాలపై విద్యార్థులకు అవ గాహన కల్పించాలని తెలిపా రు. బాలబాలికలు అధిక సమ యం పాఠశాలలోని కేటాయి స్తారని, ఈ నేపథ్యంలో విద్యా ర్థుల ప్రవర్తనలో ఏమైనా మా ర్పులు వచ్చినట్లయితే వారితో మాట్లాడి కౌన్సిలింగ్ ఇవ్వాల ని, చట్టంలో పేర్కొన్న విధంగా అమ్మాయి/అబ్బాయి ఆరోప ణలు ఎదుర్కొంటే వెంటనే సం బంధిత పోలీస్ సిబ్బందికి తెలి యజేయాలని తెలిపారు. లైం గిక వేధింపులను ఉద్దేశ పూ ర్వకంగా దాచినా అట్టి వారిపై శిక్షలు ఉంటాయని, విద్యార్థు లు ధైర్యంగా ముందుకు వచ్చి వేధింపులను తెలియజేసే వి ధంగా వారికి ప్రత్యేక అవగాహ న కార్యక్రమాలు నిర్వహించాల ని, ఏ స్థాయి వేధింపు లైన శిక్ష లు కఠినంగా ఉంటాయని తెలి పారు. విద్యార్థులకు భద్రత, మానసిక ప్రశాంతత



కల్పించ డం ద్వారా వారి కలలను సా కారం చేసుకునే విధంగా తో డ్పాటు అందించాలని తెలి పారు. సబ్ కలెక్టర్ మాట్లాడు తూ బాలలపై వేధింపులు జరి గినప్పుడు సామాజికంగా సమ స్యలు ఎదురవుతాయని, భ యపడకుండా చట్టపరంగా చ ర్యలు తీసుకునేందుకు బాల బాలికలకు అవగాహన కల్పిం చి ప్రోత్సాహం కల్పించాలని తెలిపారు. ఎ.ఎస్.పి మాట్లాడు తూ ప్రతి నెల రోజులకు కనీసం 2/3 కేసులు ఫోక్సో చట్టం క్రిం ద నమోదు అవుతాయని, సో షల్ మీడియా, మొబైల్ ప్రభా వంతో లైంగిక వేధింపుల సం ఘటనలు అతి చిన్న వయసు లో పాల్పడడం ద్వారా బాల్యం ఉన్నత ఆశయాలను కోల్పోవ డమే కాకుండా జైలు జీవితం ద్వారా వారి తల్లిదండ్రులకు బాధను కలిగిస్తారని, ఇలాంటి చర్యలు జరగకుండా ఉపాధ్యా యులు విద్యార్థులతో సన్నిహి తంగా ఉంటూ బాల్యం నుంచి సన్మార్గంలో నడిచే విధంగా వా రికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ. ఉమ, ఎ.సి.ఎం.ఓ. జగన్, బాలల పరిరక్షణ అధి కారి రమణ, శి తదితరులు పా ల్గొన్నారు.

# గణేష్ నిమజ్జోత్సవాలకు రోడ్లు చదును చేయాలి

ఖానాపూర్ సెప్టెంబర్ 3( ప్రజా జ్యోతి



) ఖానాపూర్ పట్టణంలో నెలకొల్పిన మండపాల్లోని వినాయకులను నవరాత్రుల అనంతరం నిమజ్జనానికి గోదావరి నదిలో వదిలే క్రమంలో పట్టణంలో గల రోడ్లను చదును చేయాలని హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శిలు మంత్ర రాజం సురేష్ శెట్టి శ్యామోహన్ రావులు స్థానిక అధికారులను కోరుతున్నారు ఈ మేరకు గురు శుక్ర శనివారాల్లో ముఖ్య గణపతులైన శ్రీరామ్ నగర్ సాయి నగర్ అంబేద్కర్ నగర్ శివాజీ నగర్ శాంతినగర్ గాంధీ నగర్ సుభాష్ నగర్ విద్యానగర్ పద్మావతి నగర్ ఇంద్రనగర్ గణపతుల నిమజ్జనాలు అత్యంత వైభవంగా జరుగుతాయని అయితే పట్టణ రోడ్లలో కళాశాల వద్ద వివేకానంద చౌక్ లో శ్రీరామ్ నగర్ లో సిసి రోడ్లు ఇరుకుగా ఉన్నందున ఎత్తు పల్లవులు లేకుండా సరిచేయాలని మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ఎంపీడీవో చిక్యాల రత్నాకర్ రావు ఎమ్మార్వో సుజాతలను కోరుతున్నారు విద్యుత్ హే రామ్ సింగ్ అధికారులు రాత్రిళ్ళు ఇబ్బందులు కలక్కుండా చర్యలు తీసుకోవాలని గోదావరి పరివాహక ప్రాంతాల్లో బార్కెట్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు ఈ మేరకు గోదారి నది ప్రాంతాన్ని పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో సురేష్ శెట్టి శ్యామ్ తో పాటు కరిపే శ్రీనివాస్ చింతామణి శ్రీనివాస కృష్ణలు పాల్గొన్నారు.

# సైబర్ జాగృతి దివస్

## ఆర్ టిఏ ఈ చాలన్ ఫ్రాడ్స్, ఫే క్ ప్రొఫైల్ స్కాం, కస్టమర్ సర్వీ సెస్ (ఆన్ లైన్ బుకింగ్),డిజిట ల్ అరెస్ట్ లపై అవగాహనడిగ్రీ కళాశాల, లారీ ఓనర్స్ అ సోసియేషన్ బిల్డింగ్ లలో అవ గాహన సదస్సులు

సైబర్ డి.ఎస్.పి హసీబుల్లా

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 3, (ప్రజా జ్యోతి)

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సైబర్ జాగృతి దివస్ ను నిర్వ హిస్తున్నట్లు సైబర్ డి.ఎస్.పి హసీబుల్లా తెలిపారు. ఈ సం దర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంలోని డిగ్రీ కళాశాలలో, లారీ ఓనర్స్



అసోసియేషన్ బిల్డింగ్ లో డిజిటల్ అరెస్ట్ ల పేరుతో ప్రస్తుత సమాజంలో జరుగు తున్న నేరాలపై పూర్తి అవగా హన విద్యార్థులకు, లారీ ఓన ర్స్, డ్రై వర్ లకు కల్పించి చై తన్య పరచడం జరిగిందని తె లిపారు. అదేవిధంగా నేరాలు జరుగు పద్ధతిని విద్యార్థులకు వివరిం చారు. ఈ కార్యక్రమం లో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. జే. సంగీత, లారీ ఓనర్స్ ప్రెసి డెంట్ జై సింగ్, సైబర్ క్రైమ్ సి బ్బంది బి. సురేందర్, సంతోష్, అహ్మద్ తదితరులు పాల్గొ న్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓ పె న్ యూనివర్సిటీ ద్వారా ఆది వాసి గిరిజనులకు ఉచితవిద్య

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 3, (ప్రజా జ్యోతి)

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓ పె న్ యూనివర్సిటీ ఆదివాసి గిరి జన విద్యార్థులకు పి వి టి జి ఉచిత విద్య అందిస్తుందని డి బి ఏ ఓ విద్యార్థి సేవా విభాగం డైరెక్టర్ డాక్టర్ వై వెంకటేశ్వర్లు తెలిపారు. మారుమూల అట వీ ప్రాంతంలో నివసిస్తున్న గిరి జనులకు అనేక ఆర్థిక, సామా జిక కారణాల విద్యను అందిం చాయి. ఓపెన్ వర్సిటీ 500రూ పాయలు మాత్రమే ఫీజుతో డి గ్రీ( యూజీ బిఏ బీకాంబీఎస్సీ) విద్యార్థులకు అడ్మిషన్లు ఇస్తా మన్నారు, ఈ సందర్భంగా ఉ ట్నూర్ ఐటీడీఏ పీఓ కుష్బూ గుప్త ఐఏఎస్ అడ్మిషన్ ల పోస్ట ర్ ని విడుదల చేశారు. అడ్మిష న్ ల చివరి తేదీ సెప్టెంబర్ 12 అని తెలిపారు. ఓపెన్ యూని వర్సిటీ ప్రొఫెసర్ వెంకటరమణ ఓపెన్ యూనివర్సిటీ గత 43 సంవత్సరాల నుంచి నాణ్యమై న విద్యనందిస్తుందన్నారని, ప్రొఫెసర్ గంటి రవీందర్ ఆది వాసులకు విద్యతో ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఐటీ డీఏ ఏవో దామోదర స్వామి, ఉట్నూరు డిగ్రీ కాలేజ్ సిబ్బం ది, ప్రిన్సిపాల్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ బీసీ లకు రిజర్వేషన్లు ఇస్తుందన్న నమ్మకం లేదు

మంచిర్యాల ,3,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్ట కుండా దాదాపు 8 నెలలు కాలాన్ని వృధా చేసిందని, మొక్కుబడులుగా కమిటీలు వేస్తూ చివరకు కులగణన రిపోర్టు కూడా బయట పెట్టలేదని అలాంటప్పుడు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటే ఎలా నమ్ముతామని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో అనుమానం వ్యక్తం చేశారు. తమిళనాడు తరహాలో ఆర్టికల్ 31సి ప్రకారం చట్టం చేసి దాన్ని 9వ షెడ్యూల్లో చేర్చితే 31-బి ప్రకారం రాజ్యాంగ రక్షణ ఉండే అవకాశాలు ఉంటాయని అప్పుడే ఈ పద్ధతి ప్రకారం ముందుకు వెళ్తే న్యాయస్థానాల్లోనూ కొట్టి వేసే పరిస్థితి ఉండదని, బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు.బీసీ రిజర్వేషన్లపై ముందుకు పోయి బీసీలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ భావించి తమిళనాడు రాష్ట్ర తరహాలో ప్రయత్నాలు చేసి ముందుకు వెళ్లి ఉంటే బీసీ రిజర్వేషన్లు ఇస్తుందన్న నమ్మకం బీసీ సమాజంలో కలిగేదని నరెడ్ల శ్రీనివాస్ అన్నారు.నేడు రాష్ట్రంలో అన్ని ప్రధాన పార్టీలను నడిపిస్తున్నది అగ్రవర్ణ నాయకులే కాబట్టి వాళ్ళ రాజకీయ లబ్ధి, స్వలాభం కోసమే బీసీ రిజర్వేషన్ల అంశాన్ని వాడుకుంటున్నట్లు స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. చాలా రాష్ట్రాల్లో రిజర్వేషన్లను జీవోల ద్వారా 50 శాతం దాటి ఇవ్వాలని చూసినప్పుడు కోర్టులు



కొట్టివేయడం చూసామన్నారు. గతంలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అలాగే కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రిజర్వేషన్ల పెంపు కోసం ప్రయత్నించగా హైకోర్టులు కొట్టివేసిన సంగతిని మరువద్దన్నారు..

# గోదావరి వంతెన పై గణపతి నిమజ్జన ఏర్పాట్లు

## స్థలాన్ని పరిశీలించిన ఏసీపి వెంకటేశ్వర్లు



జైపూర్: సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి)

జైపూర్ మండలంలోని ఇందారం గ్రామ సమీపంలో ఉన్న గోదావరి వంతెన పై గణపతి నిమజ్జన ఏర్పాట్లను ఏసిపి వెంకటేశ్వర్లతో పాటు సీఐ వేణు చందర్,ఎస్సై శ్రీధర్, శ్రీరాంపూర్ ఎస్సై సంతోష్,ఎంపీడీవో సత్యనారాయణ లు కలిసి స్థలాన్ని పరిశీలించారు, గణపతి నిమజ్జనం చేసే దగ్గర 20 పాయింట్లు పెట్టి,20 క్రేన్లు ఏర్పాటు చేసి లైటింగ్ అధికంగా పెట్టాలని, మెడికల్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని, సానిటరీ సిబ్బందిని షిఫ్టు వైస్ డ్యూటీ వెయ్యాలని క్రేన్ ఆపరేటర్స్ ను ట్రక్టర్ డ్రైవర్లను అదనంగా ఉంచాలని వంతెన చుట్టూ భారీ కేడ్లు ఏర్పాటు చేయాలని గణపతి శోభా యాత్రను శాంతియుతంగా జరిగేలా చూడాలని అధికారులకు ఏసిపి వెంకటేశ్వర్లు ఆదేశించారు.

# టేకు చెట్లు నరికిన వారిపై కేసు నమోదు.

జన్నారం,సెప్టెంబర్3(ప్రజాజ్యోతి)

జన్నారం మండలంలోని ఇంధన పెల్లి రేంజ్ లోతొర్రె బీట్ పాలగోరి అటవీ ప్రాంతంలో అక్రమంగా గుడిసెలు వేసుకున్న ఆదిలాబాద్ జిల్లా నెట్నూర్, లింగాపూర్ మండలాలకు చెందిన 60 మంది గిరిజనులు మంగళవారం రాత్రి సుమారు 11 గంటలకు మరియు అర్ధరాత్రి 2 గంటలకు టేకు చెట్లు మరియు గ్రిరి జాతికి చెందిన 52 చెట్లను అక్రమంగా నరికివేశారు.అక్కడే డ్యూటీ లో ఉన్న 14 మంది అటవీ ఎంత వారించిన వినకుండా వారిని నెట్టివేసి చెట్లను ధ్వంసం చేశారు. ఈ విషయం తెలుసుకున్న లక్షేటిపేట సి.ఐ రమణ మూర్తి,ఇంధనపెల్లి ఎఫ్.ఆర్.ఓ శ్రీధర చారి,ఎస్.ఐ గొల్లపెల్లి అనూష అక్కడికి వెళ్లి పరిస్థితులను సమీక్షించి,గిరిజనులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. చెట్లను నరికిన వారిపై కేసులు నమోదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా అడవులను నరకడం చట్టారీత్యా నేరమని భూమి కావాలంటే కలెక్టర్ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లులను గవర్నర్ వెంటనే ఆమోదించాలి.



జన్నారం,సెప్టెంబర్3(ప్రజాజ్యోతి)

బీసీ రిజర్వేషన్ బిల్లులను తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ వెంటనే ఆమోదించాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకుడు కోడూరు చంద్రయ్య కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని గ్రామపంచాయతీలు, మండల, జిల్లా పరిషత్తులు, పురపాలికలు ,నగరపాలక, సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై 50% పరిమితిని ఎత్తివేసే బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచేందుకు ఉద్దేశించిన పంచాయతీరాజ్ పురపాలక చట్టాల సవరణ బిల్లులు రెండింటిని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోదించాలని కోరారు. బీసీ కులాల వారికి రిజర్వేషన్ల విషయంలో న్యాయం జరిగేలా గవర్నర్ తక్షణమే ఈ రెండు బిల్లులను ఆమోదించి బీసీలకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఎస్.హెచ్.వి.ఆర్ మొబైల్ యాప్ పై అవగాహన

జన్నారం,సెప్టెంబర్3(ప్రజాజ్యోతి)

జన్నారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం రోజున స్వచ్ఛ ఏవం హరిత్ విద్యాలయం రేటింగ్(ఎస్.హెచ్.వి.ఆర్) మొబైల్ యాప్ పై మండలంలోని అన్ని పాఠశాలల యజమాన్యాలు మరియు జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాధికారి విజయ్ కుమార్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన మరియు పాఠశాల పరిశుభ్రత గురించి సంబంధించిన వివరాలను ఈ మొబైల్ యాప్ నందు నమోదు చేయాలని, వివరాల నమోదు ఆధారంగా ప్రతి పాఠశాలకు ఒక రేటింగ్ ఉంటుందని, అట్టి రేటింగ్ ఆధారంగా జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి మరియు జాతీయస్థాయిలో పాఠశాలలను ఎంపిక చేసి, జాతీయ స్థాయికి ఎంపికైన పాఠశాలకు లక్ష రూపాయల నగదు తో పాటు ప్రశంసా పత్రం అందజేయబడుతుందని తెలిపారు. ఇట్టి శిక్షణ కార్యక్రమానికి డిఆర్పీలుగా తుంగూరు గోపాల్, మధుకర్ లు వ్యవహరించగా సిఆర్పీలు నీలం శేఖర్, దయాకర్, శివకుమార్, రవి, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం. . .



తాండూరు సెప్టెంబర్ 3( ప్రజా జ్యోతి)

స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ల పరిమితి నిబంధనలు ఎత్తివేస్తూ అసెంబ్లీలో చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసినందుకుగాను తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈసా ఆధ్వర్యంలో బుధవారం రోజున మండల కేంద్రంలోని ఐబి లో టపాసులు పేల్చి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సిరంగి శంకర్ ,ఎస్ మహేందర్ రావు, సాలిగామా బానాయ్య, గట్టు మురళీధర్ రావు, సూరం దామోదర్ రెడ్డి, మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు . . .

### పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ చిత్రపటానికి పాలభిషేకం. .

మంచిర్యాల్ జిల్లా రైల్వే స్టేషన్లో వందే భారత్ రైలు నిల్పడానికి రైల్వే బోర్డు తో మాట్లాడి వందే భారత్ రైలు ఆగడానికి కృషి చేసిన ఎంపీ చిత్రపటానికి పాలభిషేకం చేసి కృతజ్ఞతలు తెలుపుకున్నారు,,

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ ఇంజనీర్ గా ఎస్ రాజేందర్



మంచిర్యాల ,3,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):

మంచిర్యాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఇంజనీరు పోస్టు ఖాళీగా ఉన్నందున మంచిర్యాల మున్సిపల్ కార్యాలయం లో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న ఎస్ రాజేందర్ కు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ ఇంజనీర్ ( ఎఫ్ ఏ సి ) గా బాధ్యతలు నిర్వహించడానికి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇంజనీర్ ఇన్ చీఫ్ సిహెచ్, హైదరాబాద్ ఉత్తర్వుల నెంబర్ . 2800/ ఎస్ ఐ / సిఎస్ 3/ టీజీ /2025, తేదీ. 01-09-2025 ప్రకారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇంజనీరింగ్ చీఫ్ ఆదేశాల ప్రకారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ ఇంజనీర్ గా ఎస్ రాజేందర్ బాధ్యతలు చేపట్టారు. ఆయనను బుధవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కే సంపత్ కుమార్, తోటి సిబ్బంది శాలువా కప్పి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మీ రాజ మనోహర్, మేనేజర్ ఎస్ కరుణాకర్, శ్రీమతి సిహెచ్ అనితా దేవి, బి మధు టీ వో, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్ మండలంలో స్వచ్ఛ హరిత విద్యాలయ శిక్షణా కార్యక్రమం

కాగజ్‌నగర్ రూరల్ : సెప్టెంబర్03 (ప్రజాజ్యోతి)

కాగజ్‌నగర్ మండలంలోని ప్రతి పాఠశాల స్వచ్ఛ హరిత విద్యాలయ రేటింగ్ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని అమలు చేయాలని మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలల్లో టాయిలెట్లు, తాగునీటి సౌకర్యం, హ్యాండ్‌వాష్ అలవాట్లు, జీవన నైపుణ్య శిక్షణ, విద్యార్థుల స్వీయాభివృద్ధి వంటి అంశాలను స్వచ్ఛ హరిత విద్యాలయ యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలు, చేపట్టిన కార్యక్రమాలు అన్నీ రికార్డులో ఉండాలని, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో కేంద్ర బృందం పరిశీలన తర్వాతే ర్యాంకులు కేటాయిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ నోడల్ ఆఫీసర్ జాడి దేవాజి, డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ శ్రీకటకం మధుకర్, అన్ని ఉన్నత పాఠశాలల గజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు, స్టేట్ రిసోర్స్ పర్సన్స్ మామిడాల తిరుపతయ్య, శాంతి కుమార్, మండల రిసోర్స్ పర్సన్స్ బాలకృష్ణ, దామోదర్ తదితరులు పాల్గొన్నారు. వీరి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇస్తూ, విద్యార్థులలో శుభ్రత అలవాట్లు పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణ, హరిత వాతావరణ సృష్టి, స్వచ్ఛత పై అవగాహన కల్పించే విధానాలను వివరించారు.



## శ్రీ చైతన్య స్కూల్ కెమిస్ట్రీ సబ్జెక్టు ఉపాధ్యాయురాలు కావ్యకు ఉత్తమ ఉపాధ్యాయు రాలిగా అవార్డు

**మంచిర్యాల ,3,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**



మంచిర్యాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బుధవారం ట్రస్మా మంచిర్యాల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా, మండల విద్యాశాఖాధికారి నస్పూర్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ ఇద్దరూ మంచిర్యాల జిల్లా నుంఛి ఉత్తమ ఉపాధ్యాయులను జ్ఞాపికల్, శాలువాలతో సత్కరించారు. శ్రీ చైతన్య స్కూల్ లక్ష్మీనగర్ బ్రాంచ్ నుంఛి కెమిస్ట్రీ సబ్జెక్టును నిర్వహిస్తున్న కావ్యకు ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు లభించింది. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు నామినేట్ కావడానికి ఆమె చేసిన కృషిని శ్రీ చైతన్య స్కూల్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు ప్రిన్సిపాల్ అయూబ్ లు ప్రశంసించారు.

## పలు గ్రామపంచాయతీలను తనిఖీలు చేసిన ఎంపీఓ



**జైపూర్: సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి)**

పలు గ్రామపంచాయతీలను బుధవారం ఎంపీవో శ్రీపతి బాబురావు తనిఖీలు చేపట్టారు,జైపూర్ మండల పరిధిలోని పెగడపల్లి,ఎల్కంటి, గ్రామాలను సందర్శించి ప్రతి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, చెత్త సేకరణ తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని గ్రామంలో ఎక్కడ కూడా ప్లాస్టిక్ కవర్లు మరియు ఇతర వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని అన్నారు,వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున తగు చర్యలకు ఆదేశించారు,ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, డి, పావని పాల్గొన్నారు.

## భారీ వర్షానికి కూలిన ఇల్లు

సెప్టెంబర్ 3 రబ్బెన ప్రజా జ్యోతి న్యూస్

రెబ్బెన : ఇటీవల ఏకధాటిగా కురుస్తున్న అతి భారీ వర్షాలకు రెబ్బెన మండలంలోని కైరుగాం గ్రామానికి చెందిన తూమోజు అనసూయ వృద్ధురాలు, క్రీ, శే, భగవంతు%శీ% చారి, ఇంటి నెంబర్ 1-98 గల ఇంటి గోడలు మంగళవారం రాత్రి కురిసిన వర్షాలకు కూలిపోయాయి గోడలు కూలిన సమయంలో అనసూయ ప్రక్క ఇంటిలో ఉండటం వలన ప్రమాదం తప్పిందని వాపోయింది, తనకు సంబంధిత అధికారులు ఇందిరమ్మ ఇల్లు (నష్టపరిహారం ) మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు





# మంచిర్యాల లో మస్తు వానలు..





## తడిసి ముద్దవుతున్న ప్రజలు

## అప్రమత్తంగా అన్ని చర్యలు తీసుకుంటున్న జిల్లా యంత్రాంగం

**మంచిర్యాల ,3,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల జిల్లాలో కంటిన్యూగా ప్రతిరోజు వానలు దంచి కొడుతూనే ఉన్నాయి. దాంతో ప్రజలు, రైతులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. రెండు రోజులు తుప్పర తుప్పర గా చిరుజల్లులు పడి తెరపి ఇచ్చిన వాన కారణంగా అందరూ రిలాక్స్ అయ్యారు. కాగా బుధవారం మంచిర్యాల జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో వర్షం కురిసింది మంచిర్యాల పట్టణంలో కూడా భారీ వర్షం కురవడంతో పట్టణంలోని ముంపుకు గురి అయ్యే ప్రాంతాలు ఎన్టీఆర్ నగర్, రాళ్లవాగు, జన్మభూమి నగర్, ఎల్ఐసి కాలనీ తదితర ప్రాంతాల్లో ఉన్న కాలనీల వాసుల పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. అంతేకాదు పట్టణంలో పలుచోట్ల వినాయక చవితి పండుగ వినాయక నవరాత్రుల సందర్భంగా, ఏర్పాటుచేసిన గణనాధుల మండపాల వద్ద కూడా కురుస్తున్న వానలతో భక్తులు, నిర్వాహకులు కొంత మేరకు ఇబ్బందులకు గురయ్యారు. పలుచోట్ల మండపాల వద్ద హోమాలు, వివిధ రకాల పూజలు, ప్రతిరోజు నిత్యం అన్నదాన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రజలు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. రానున్న రెండు రోజుల్లో కూడా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడతాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా రానున్న 24 గంటల్లో వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతున్నందున అదిలాబాద్, కొత్తగూడెం ,తదితర ప్రాంతాలతో పాటు మంచిర్యాలలో కూడా అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. దాంతో మంచిర్యాల జిల్లాలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆధ్వర్యంలో సంబంధిత అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. పట్టణ, పల్లె ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ వివరాలను తెలుసుకుంటూ జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తంగా ఉంచారు. మంచిర్యాలకు దగ్గరలో ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్టులో వరద నీరు రావడంతో జలకళ ఉట్టిపడుతోంది. నీరు వదులుతున్నారు .అదేవిధంగా మంచిర్యాల గోదావరి నదిలో నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ రెండు ప్రాంతాలను కూడా మంచిర్యాల జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు వెళ్లి పర్యవేక్షిస్తున్నారు. ఏది ఏమైనా ఒకవైపు భారీగా దంచుతున్న వర్షం, మరోవైపు పండుగ వినాయక చవితి పండుగ కోలాహలం మంచిర్యాల పట్టణంలో కొనసాగుతున్నది.

### మంచిర్యాల జిల్లాలోని 18 మండలాల్లో కురిసిన వర్శ పాతం వివరాలు...

మంచిర్యాల జిల్లాలోని 18 మండలాల్లో బుధవారం కురిసిన వర్షపాతం వివరాల ప్రకారం కోటపల్లి మండలంలో 44.2 మిల్లీమీటర్లు, బెల్లంపల్లిలో 18.6, తాండూరులో 15.6, నిన్నెలా లో 13.8, కన్నెపల్లి మండలంలో 10.6, కాసిపేట మండలంలో 10.2 మి. మి., మందమర్రిలో 8, స్కూల్లో 3.8 జైపూర్లో 14.6, మంచిర్యాలలో 3.2, వేమనపల్లిలో 6, భీమిలిలో 7.4, భీమారంలో 5.8, చెన్నూరు లో 7.4, హాజీపూర్ లో 6.4 మి. మి. వర్షపాతం నమోదయింది. జిల్లా మొత్తంగా ఓవర్ ఆల్ గా 9.8 మి. మి వర్షపాతం నమోదైనట్లు సంబంధిత అధికారులు వివరించారు.

## బిఎస్పి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రమ్ శేఖర్ ను సన్మానించిన మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్

**మంచిర్యాల ,3,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

తెలంగాణ, ఆంధ్ర బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పి) సంయుక్త సమావేశం హైదరాబాద్ లక్డికాపూల్ లో గల రాష్ట్ర కార్యాలయంలో బుధవారం జరిగింది. బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఇబ్రం శేఖర్ కు పుష్పగుచ్ఛము ఇచ్చి , శాలువాతో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ సన్మానించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కాదాసి రవీందర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్మోహన్, అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రత్నాపురం రమేష్, రాష్ట్ర ఈసీ మెంబర్ జంగు బాబు తదితరులు పాల్గొన్నారు.



## నంబర్ కు హాయ్ అని మెసేజ్ పంపగానే...?

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి)**

వినియోగదారుల సౌకర్య తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆధ్వర్యంలో ఆధునిక సాంకేతికతను వినియోగంలోకి తీసుకువచ్చి వాట్సాప్ చాట్ బాట్ ద్వారా సేవలు అందించడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఆసిఫాబాద్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శేషరావు రాథోడ్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు తమ మొబైల్ వాట్సాప్ ద్వారా 7901628348 నంబర్ కు హాయ్ అని మెసేజ్ పంపగానే కాల్ సెంటర్ కు సందేశం అంది వివిధ ఆప్షన్లు వస్తాయని తెలిపారు. కంప్లైంట్, ఫాలో అప్, అదనపు సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. వినియోగదారుడు తన యునిక్ సర్వీస్ నెంబర్ నమోదు చేసినట్లయితే ఫిర్యాదుకు సంబంధించిన విభాగాల మెనూ కనిపిస్తుందని, ఎంపికను ఎంచుకుని ఫిర్యాదు నమోదు చేయవచ్చని, ఏజెంట్ తో చాట్ చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదు సంబంధిత ఐ. డి. వినియోగదారునికి సందేశం రూపంలో అందుతుందని తెలిపారు. ఫిర్యాదు అనంతరం తాను పొందిన ఫిర్యాదు ఐ. డి. ద్వారా సమస్య పురోగతిని పరిశీలించుకోవచ్చని, సమస్య పరిష్కారం అయిన తర్వాత వినియోగదారునికి ఐ. వి. ఆర్. ఎస్. కాల్ వస్తుందని, సమస్యపై అభిప్రాయం అడుగుతారని, వినియోగదారుడు సంతృప్తి చెందనట్లయితే, తిరిగి ఫిర్యాదులు రీఓపెన్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. అధికారిక వెబ్సైట్ %షషష్.స్త్రఅజూఎష్రీ.షశీఎ% లో వాట్సాప్ ఐకాన్ అందుబాటులో ఉంటుందని, వినియోగదారులు నేరుగా చాట్ చేయవచ్చని, అదనంగా టోల్ ఫ్రీ నంబర్ 1912 ద్వారా ఫిర్యాదు నమోదు చేయవచ్చని తెలిపారు.

# మంచిర్యాల జిల్లా కేంద్రం లో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ 2025 -26 కు క్రీడా కారుల ఎంపికలు

**మంచిర్యాల జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి జి.హనుమంతరెడ్డి**



**మంచిర్యాల ,3,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం నుంచి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ 2025 -26 కుగాను మంచిర్యాల జిల్లా నుంచి 19 ఆటలలో ఎంపిక క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి జి.హనుమంతరెడ్డి తెలిపారు. పురుషులు మరియు మహిళలకు అటిలెటిక్స్ , క్రికెట్ .ఫుట్బాల్. లాన్ టెనీస్, టేబుల్ టెన్నిస్, రెజ్లింగ్ ,ఖో ఖో , భాస్కట్ బాల్, చెస్, హాకీ, పవర్ లిఫ్టింగ్, వాలీబాల్, సెటిల్ బ్యాడ్మింటన్ ,క్యారమ్స్ ,కబడ్డీ, స్విమ్మింగ్, వెయిట్ లిఫ్టింగ్, యోగ లాంటి క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. అదేవిధంగా బెస్ట్ ఫిజిక్యూ క్రీడ కూడా ఉంటుందన్నారు. ఉత్సాహవంతులైన ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే జిల్లా యోజన క్రీడల శాఖ కార్యాలయం మంచిర్యాలలో ఈనెల 5 లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, జిల్లాస్థాయి ఎంపిక పోటీలు ఈనెల 6న శనివారం నాడు మంచిర్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ బాలుర పాఠశాల వెనుక, ఆర్టీసీ బస్టాండ్ పక్కన గల క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు అధికారి తెలిపారు. పూర్తి వివరాలకు చరవాణి నంబర్లు. 9963539234, అలాగే 9515092010 లలో సంప్రదించవచ్చని ఆయన వివరించారు.

# ఏరియా నూతన జిఎం ఎన్.రాధాకృష్ణ బాధ్యతలు..

**మందమర్రి , సెప్టెంబర్ 03(ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ పదవీ బాధ్యతలను ఎన్.రాధాకృష్ణ బుధవారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్.ఓ.టు.జి.ఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏరియా సేఫ్టీ అధికారి భూ శంకరయ్య, ఐ.ఈ.డి ఎస్.ఈ కిరణ్ కుమార్ లు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. మందమర్రి ఏరియా స్థితిగతులను అధికారులు, హెచ్.ఓ.డి లు ఏరియా నూతన జనరల్ మేనేజర్ రాధాక్రిష్ణకు వివరించారు. అనంతరం కే.కే.2 ఓ.సి.లో డంపర్స్ విభాగాన్ని పరిశీలించి, యంత్రాలకు అవసరమైన విడిభాగాలు సకాలంలో అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. బ్రేక్ డౌన్లను తగ్గించి పరికరాలను సక్రమంగా ఉపయోగించుకోవాలని అధికారులకు ఉద్యోగులకు సూచించారు. ఓ.సి కార్యాలయంలో మహా గణపతికి ప్రత్యేక పూజలు చేసి అన్నదానం కార్యక్రమాన్ని జి.ఎం ఎన్.రాధాకృష్ణ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, మేనేజర్ రామరాజు, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్. వెంకట వంశీధర్ తదితరులు ఉన్నారు.



# ఎస్టిపిపి లో డా. కే రవీందర్, డా. శ్యామల లు చేసిన సేవలు మరువలేనివి,

**వైద్య వృత్తిని నిబద్ధతతో, అంకిత భావంతో చేస్తారు**

**ఎస్టిపిపి జిఎం కె శ్రీనివాసులు**

**బదిలీ పై వెళ్తున్న సింగరేణి వైద్యులకు సన్మానం**



**మంచిర్యాల ,3,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** ఎస్టిపిపి లో డా. కే రవీందర్, డా. శ్యామల లు చేసిన సేవలు మరువలేనివని, వారు వైద్య వృత్తిని నిబద్ధతతో, అంకిత భావంతో చేస్తారన్నారని ఎస్టిపిపి జిఎం కె శ్రీనివాసులు కొనియాడారు. ఎస్టిపిపి లోని పరిపాలన భవనంలో గల సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, సింగరేణిలో ఇటివల జరిగిన వైద్యుల బదిలిలలో ఎస్టిపిపి డిస్పెన్సరిలో పనిచేసిన మెడికల్ సూపరింటెండెంట్ వైద్యులు డా. కే రవీందర్, డా. శ్యామల లు రామగుండము ఏరియా హాస్పిటల్ కి బదిలీపై వెళు _న్న సందర్బంగా వారికి ఎస్టిపిపి అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ఈడి ఎస్టిపిపి సిహెచ్ చిరంజీవి, జీఎం ఎస్టిపిపి కె శ్రీనివాసులు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్టిపిపి అధికారులు , ఉద్యోగులు బదిలీపై వెళ్తున్న డాక్టర్లు చేసిన సేవలను , వారితో ఉన్న అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా జిఎం కె శ్రీనివాసులు మాట్లాడుతూ, ముఖ్యంగా కరోనా మహమ్మారి విజృంభణ సమయంలో వారు నిర్భయంగా కరోనా రోగులకు వైద్య సేవలు అందించారని, కరోనా సమయంలో రోగులకు ప్రత్యేకంగా ఫోన్ ద్వారా సంప్రదించి ప్రతిరోజు వారి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకుని, వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలను తెలిపారని, తద్వారా ఎస్టిపిపిలో విజయవంతంగా కరోనా నిర్మూలించుకున్నా మన్నారు. అంతేకాకుండా ఓవర్హాలింగ్ సమయంలో వచ్చిన కాంట్రాక్టు వర్కర్లకు కూడా కరోనా చికిత్స అందించారన్నారు. అనంతరం ఈడి ఎస్టిపిపి సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ, డాక్టర్ రవీందర్ పేషెంట్ తో చాలా స్నేహంగా ఉంటూ వారి వ్యాధికి సంబంధించి తీసుకోవాల్సిన సలహాలు సూచనలను ఇస్తూ, వారికి మనోధైర్యాన్ని ఇస్తారన్నారు. అలాగే అనవసరమైన మందులు కాకుండా అవసరమైన మందులతో, చక్కని ఆరోగ్య చిట్కాలతో వ్యాధిని నిర్మూలించే విధంగా దోహదపడతారన్నారు . అంతేకాకుండా రాత్రి వేళలో ఎవరికైన అత్యవసర ఆరోగ్య సమస్యలు వస్తే ఫోన్ చేసిన వెంటనే స్పందించి తగు సూచనలు ఇస్తారని ముఖ్యంగా మన మాజీ చీఫ్ ఓ అండ్ %డ% ఎం రాత్రివేళలో అనారోగ్యానికి గురైతే వెంట ఉండి రామగుండము ఏరియా హాస్పిటల్ కి తీసుకెళ్ళి చికిత్స ఇప్పించి మెరుగైన వైద్యం కోసం ఉన్నత హాస్పిటల్ కి రిఫరల్ చేయించారన్నారు. అలాగే డాక్టర్ శ్యామల కూడా స్త్రీ, శిశు సమస్యలకు మెరుగైన వైద్య సేవలు అందిచారని, ముఖ్యంగా గర్భిణి స్త్రీలు తీసుకోవాల్సిన ఆహారాలు, మందులు ఇతర సలహాలు సూచనలు చేస్తూ అందరితో నవ్వుతూ మాట్లాడుతారని తెలిపారు. ఎస్టిపిపి ప్రభావిత గ్రామాలలో గత నెల రోజులుగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాలలో 482 మంది గ్రామ ప్రజలు వైద్య సేవలు పొందారని, ఈ వైద్య శిబిరాలు విజయవంతంగా పూర్తి చేసినందుకు గాను డాక్టర్ రవీందర్ కు ప్రశంసా పత్రాన్ని ఈడి సిహెచ్ చిరంజీవి చేతుల మీదుగా ఇచ్చారు .ఈ కార్యక్రమంలో జిఎం(పిసిఎస్) ఎం నరసింహారావు గారు, ఏజిఎం ఫైనాన్స్ మురళీధర్ , ఏజిఎం (ఈఎం) మదన్మోహన్ , ఏజిఎం ఎస్ శ్రీనివాస్ , సీఎంఓఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్ , డీజీఎం డి. పంతుల , సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్ ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# . హుడ్కిల్లి ,వెంకట్రావుపేట్ అంతరాష్ట్ర బ్రిడ్జిమీదు గాప్రవహిస్తున్నగంగానది

**సందర్శించిన సిర్పూర్ (టి) తహసిల్దార్ రహీము ద్దీన్,ఎంపీడీవో సత్యనా రాయణ,ఎస్సై కమలా కర్**

**రెవెన్యూ,పోలీస్ సిబ్బం ది ని మోహరించి రాకపో కలు నిలిపివేసి హెచ్చరి కలు జారీ**

సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 3, ప్రజా జ్యోతి న్యూస్:ఽ

కొమురం భీ0,ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండ లంలోని హుడికిలి వెంక ట్రావుపేట అంతరాష్ట్ర బ్రిడ్జిలో మీది నుండి వర్ధ నది నీటి ప్రవాహం ఎక్కువ వై వెంకట్రావుపేట్ బ్రిడ్జి వీధి నుండి ప్రవహిస్తున్న వార్ధా నది,తాసిల్దార్ రహీముద్దీన్ ఎంపీడీవో సత్యనారాయ ణ, ఎస్సై కమలాకర్ లు సందర్శించిన అనంతరం రెవెన్యూ, పోలీస్ సిబ్బంది మోహరించి రాకపోకలు నిలిపివేసి ఏ వాహనం కూడా బ్రిడ్జ్ మీది నుండి వెళ్ళవద్దని హెచ్చరించారు.ఎంపీడీవో సత్యనారా యణ,ఎస్ఐ.కమలాకర్ తో కలిసితాహాసిల్దార్ రహీము ద్దీన్ మాట్లాడుతూ!ప్రజల సహకరించవలసిందిగా కోరారు.ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో స్నానాలకు గాని చేపల వేటకు కానీ వెళ్ళ వద్దని అన్నారు.

వరద నీటిని దాటే ప్రయత్నం కూడా చేయవద్దని అన్నారు.



# మంచిర్యాల పట్టణంలో లక్ష్మీ గణపతి మూల మంత్ర సహిత మాలా మంత్ర హవనం హెూమం

**మంచిర్యాల, 3, సెప్టెంబర్ ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల పట్టణం ఎల్ఐసి కాలనీ అంజనీపుత్ర గణేష్ లక్ష్మీ గణపతిమండలి 25 వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం వేద పండితులు ఫణి శర్మ ఆధ్వర్యంలో మండపం వద్ద లక్ష్మీ గణపతి మూల మంత్ర సహిత మాలా మంత్ర హవనం హెూమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు చుంచు రాజ్ కిరణ్, కర్ణకంటి రవీందర్ ప్రతాప్ లు పాల్గొన్నారు.







# ప్రశాంతంగా కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**జన్నారం,సెప్టెంబర్3(ప్రజాజ్యోతి)**

మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో ఈ నెల 27వ తేదీన ప్రారంభమైన గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి.ప్రతి రోజి తీరొక్క పూజలతో స్వామివారిని పూజిస్తున్నారు. బుధవారం రోజున మండల కేంద్రంలోని మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేషుడిని ఎస్.ఐ గొల్లపెల్లి అనూష దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆర్యవైశ్య సంఘం మరియు వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాగణపతి వద్ద సహస్ర దీపాలతో స్వామివారికి పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని గంగపుత్ర కాలనీ లో ఏర్పాటు చేసిన గణపతి వద్ద ఏకాదశి సందర్భంగా ప్రదోష కాలంలో వేదపండితులు గుండి నరహరి శర్మ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించారు.మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో కుంకుమపూజలు,అన్నదానాలు నిర్వహించారు.

# హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం..

**మందమర్రి , సెప్టెంబర్ 03(ప్రజాజ్యోతి):**

మందమర్రి పట్టణంలో ఏర్పాటు చేసిన 153 గణపతి మండపాల నిర్వాహకులతో హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు బుధవారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగును, తహసిల్దార్ సతీష్, సిఐ శశిధర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏ.ఈ శ్రీనివాస్, సింగరేణి ఏరియా సెక్యూరిటీ అధికారి నగునూరి రవి, ఎస్సై రాజశేఖర్ లు పాల్గొన్నారు. హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు అనంతాచార్యులు, బండారి సూరిబాబు, కొంగల తిరుపతి రెడ్డి, సోతుకు సుదర్శన్, బోరిగం వెంకటేష్, దుర్గ రాజు, ఓం ప్రకాష్, వనం నరసయ్య, కొలిపాక సదానందం, రాచర్ల శివ, రాచర్ల రవి, రాగిడి రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముందుగా మండపాల



నిర్వాహకులు మాట్లాడుతూ విద్యుత్ తీగలు, గణపతి విగ్రహాలను తరలించే సమయంలో రోడ్డు పై గుంతలు వంటి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగును, సిఐ శశిధర్ రెడ్డిలు మాట్లాడుతూ నవరాత్రి వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవడంలో మందమర్రి ప్రాంతానికి మంచి పేరు ఉందని అన్నారు. కులమతాలకు అతీతంగా కలిసి పండుగలు జరుపుకునే సంస్కృతి సాంప్రదాయలను కాపాడుకోవడంలో ఈ ప్రాంత ప్రజలు ఆదర్శప్రాయం అని అన్నారు. ఇంతమంచి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అని కమిటీ సభ్యులను అభినంది ంచారు. ఈ ప్రాంతంలో ఇటీవల గంజాయి సరఫరా వాడకం పై పోలీస్ శాఖ ఉక్కుపాదం మోపుతుందని గుర్తు చేశారు.

# గ్రామ పాలనాధికారులను సకాలంలో తీసుకురావాలి

## రాష్ట్ర ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ లోకేష్ కుమార్

**కొమరం భీం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి**

ప్రభుత్వం చేపట్టిన గ్రామ పాలనాధికారుల నియామకంలో భాగంగా ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి గ్రామ పాలన అధికారులను సకాలంలో తీసుకురావాలని రాష్ట్ర ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన గ్రామ పాలన అధికారుల నియామక ప్రక్రియలు భాగంగా ఈ నెల 5వ తేదీన హైదరాబాద్ లోని హైటెక్ సిటీలో జరగనున్న కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా గ్రామ పాలన అధికారులకు నియామక ఉత్తర్వులు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని ముఖ్యమైనదిగా భావించి తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని, నియామక ఉత్తర్వుల పంపిణీ, మార్గదర్శకాలపై పలు సూచనలు చేశారు. ఇన్చార్జి మంత్రులు, స్థానిక మంత్రులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాలు పంపించాలని తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే నియమించబడిన అధకారులను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లా నుండి హైదరాబాద్ లోని హైటెక్ సిటీ కు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని, సకాలంలో నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ పాలన అధికారులుగా నియమించబడే వారికి తమ స్వగ్రామం, మండలం, నియోజకవర్గంలో పోస్టింగ్ ఇవ్వకూడదని, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, దంపతులకు నిర్దిష్ట పరిస్థితులలో విశేష మినహాయింపులు ఇవ్వవచ్చని, సంబంధిత అంశాలను జిల్లా స్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు పోస్టింగ్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిష్పక్షపాతంగా, నిబంధనలకు లోబడి నిర్వహించాలని, ప్రక్రియను జిల్లా కలెక్టర్ సమీక్షించాలని తెలిపారు

కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి హాజరయ్యారు సందర్భంగా కొమురం భీం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. హైదరాబాద్ లో జరగనున్న నియామక ఉత్తర్వులు




పంపిణీ కార్యక్రమానికి జిల్లాకు చెందిన 59 మంది గ్రామ పాలన అధికారులను సకాలంలో తీసుకువచ్చేందుకు జిల్లాలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ నుండి 1 బస్సు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 5వ తేదీ ఉదయం 4 గంటలకు బస్సు బయలుదేరుతుందని, గ్రామ పాలన అధికారులకు భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ద్విచక్ర వాహనానికి అడ్డొచ్చిన దుప్పి అదుపుతప్పి వాహనం బోల్తా

**కొమ్ము విరిగిన దుప్పి, జెల్ల మహేష్ బుర్రపగిలి పరిస్థితి విషమం,కాషా బోయిన**

**మొండి కాలు ఫ్రాక్చర్**

**ఘటన స్థలాన్ని సంద ర్శించిన సిర్పూర్(టి) ఫారెస్ట్ అధికారులు**



**సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 3, ప్రజా జ్యోతి న్యూస్ః**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)మండల కేంద్రంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన జెల్ల మహేష్, కాషాబోయిన మొండి ద్విచక్ర వాహనంపై భూపాలపట్నం నుండి సిర్పూర్ (టి), కు కూలి పనికి వెళ్తున్న సందర్భంలో దుప్పి అడ్డు వచ్చి అదుపు తప్పి ద్విచక్ర వాహనం బోల్తా పడడంతో విషాద సంఘటన చోటు చేసు కుంది. దుప్పి కొమ్ము విరిగి పారిపోవడంతో వాహనం తో పడిన కాషా బోయిన మొండి కాలు విరిగి రెండు చోట్ల ఫ్రాక్చర్ అయిందని అదేవిధంగా జెల్ల మహేష్ బుర్ర పగిలి పరిమితి కింద విషమంగా ఉండడంతో హుటా హుటిన ఇద్దరిని 108 అంబులెన్స్ లో తరలించామనీ స్థానికులు తెలిపారు. ఘటన స్థలానికి అటవీశాఖ అధికారులు చేరుకొని సందర్శించాలని గ్రామ స్తులు తెలిపారు.

# సీఎం, కాంగ్రెస్ హామీ మేరకు వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలి




**కాసిపేట, సెప్టెంబర్ 3 (ప్రజాజ్యోతి )**

సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వాల్మీకి బోయ కులస్తులను వెంటనే ఎస్టీలో జాబితాలో చేర్చి, కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర వాల్మీకి బోయ ఎస్టీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు గొంది వెంకటరమణ డిమాండ్ చేశారు. బుధవారం కాసిపేట మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో గొంది వెంకటరమణ మాట్లాడారు. వాల్మీకి బోయలను గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టి వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కాబోతుందని, అసెంబ్లీ సమావేశంలో ఈ విషయమై ప్రతిపాదన చేస్తారని ఆరు లక్షల వాల్మీకిలు ఆశించడం జరిగిందన్నారు.

## వర్ధా నది ప్రవాహంతో హుడ్కుళ్ళి రాకపోకలు నిలిపివేసిన సందర్భం లో అత్యవసరం ఉన్న ముగ్గులు గర్భవతి మహిళలను

## ట్రాక్టర్ ద్వారా సిర్పూర్ (టి)కు తరలించిన తాహా సిల్దార్ రహీం ఉద్దీన్



**సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 3, ప్రజా జ్యోతి న్యూస్::-**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని అంతరాష్ట్ర సమీపంలో ఉన్న హుడ్ కుల్లి గంగా నది ప్రవహి స్తుండడంతో హెచ్చరికలు జారీచేసి రెవెన్యూ, పోలీస్ సిబ్బంది మోహరించి రాకపోకలు నిలిపివేసిన సందర్భంలో అత్యవసర పరిస్థితిలో ఉన్న హుడ్కు ళ్ళి గ్రామానికి చెందిన ముగ్గురు గర్భవతులను తాహాసిల్దార్ రహీముద్దీన్ వైద్య సిబ్బంది,రెవెన్యూ పోలీస్ తో కలిసి హుడ్కు ళ్ళి నుండి ట్రాక్టర్ ద్వారా సిర్పూర్ (టి) తరలించా రు. అనంతరం తాసిల్దార్ రహీముద్దీన్ మాట్లాడు తూ! ఏదైనా అత్యవసరం ఉన్నట్లయితే సమాచారం అందించాలని, ఎవరు కూడా గంగా నది ప్రవాహం దాటే ప్రయత్నం చేయ వద్దని అన్నారు. చేపల వేట కూడా రావద్దని సూచించారు.సిబ్బందిని మోవరిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో తాహాసిల్దార్ రహీము ద్దీన్,వైద్య సిబ్బంది,రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ పై సీఐ దాడి

### - పోలీస్ స్టేషన్ ఎదుట భైటాయించి బీఆర్ఎస్ నేతల ఆందోళన

**చెన్నూరు సెప్టెంబర్ 05(ప్రజాజ్యోతి)**

ఎరువుల కోసం అన్నదాతలు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా నిలిచిన మాజీ కౌన్సిలర్ అనిల్ పై చెన్నూరు సిఐ దేవేందర్ రావు దాడి చేసిన ఘటన స్థానికంగా దుమారం లేపింది. యూరియా అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అన్నదాతలు బుధవారం రోజున చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో రాస్తారోకో నిర్వహించి తీవ్ర ఆందోళన చేపట్టారు. మాజీ కౌన్సిలర్ దోమకొండ అనిల్ సంఘటన స్థలానికి చేరుకొని అన్నదాతలకు మద్దతుగా ఆందోళనలో పాల్గొన్నారు. అది గమనించిన చెన్నూరు సిఐ దేవేందర్ రావు అనిల్ పై స్వల్ప దాడికి పాల్పడ్డారు. దాడి చేసిన ఘటన సామాజిక మాధ్యమంలో ప్రచారం కాగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ రాజా రమేష్ కార్యకర్తలతో కలిసి పోలీస్ స్టేషన్ ఎదుట బయట నుంచి ఆందోళనకు దిగారు. యూరియా కోసం రైతులు చేస్తున్న ఆందోళనలో పాల్గొన్న అనిల్ పై సీఐ దాడికి పాల్పడడం సరైనది కాదని, మంత్రి మన్ననలు పొందేందుకే ఈ దాడి చేశారని, భేశరతుగా అనిల్ కు సిఐ క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో విషయాన్ని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళనలు చేపడతామని రాజా రమేష్ హెచ్చరించారు. అనంతరం చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్ కోరిక మేరకు బీఆర్ఎస్ నేతలు ఆందోళన విరమించారు.



# బిలాదాఖిలాలో భూమంతర్..

### - రెవెన్యూ చట్టానికి విరుద్ధంగా పట్టాగా మార్పు

### - ఆలస్యంగా వెలుగు చూసినా రెవెన్యూ అధికారుల అక్రమాల పర్వం






**చెన్నూరు సెప్టెంబర్ 03(ప్రజాజ్యోతి)**

ప్రతిష్టాత్మక రెవెన్యూ చట్టాలను అపహాస్యం చేస్తూ చెన్నూరు రెవెన్యూ అధికారులు అక్రమాలకు పాల్పడుతున్న ఉదంతం ఆలస్యంగా వెలుగు చూసింది. మామూళ్ల మత్తులో నిబంధనలను తుంగలో తొక్కి బిలాదాఖలా, లావుని పట్టా భూములను పట్టాలుగా మారుస్తూ కోట్ల రూపాయలు విలువచేసే భూములను బడా బాబులకు అంటగడుతున్నారు. చెన్నూరు శివారు సర్వే నెంబరు 867లో గల 3ఎకరాల 14గుంటల బిలాదాఖలా నమోదు చేయబడిన స్థలాన్ని చెన్నూరు రెవెన్యూ అధికారులు రెవెన్యూ చట్టాలకు విరుద్ధంగా పట్టాగా మార్చారు. రెవెన్యూ చట్టాల ప్రకారం బిలాదాఖలా రూపంలో భూమిపై అర్హుడిగా పేర్కొన్న వ్యక్తి తదనంతరం ఆయన వారసుల పేరున మాత్రమే మార్చేందుకు వీలుండగా, చెన్నూరు రెవెన్యూ అధికారులు మాత్రం అందుకు విరుద్ధంగా బిలాదాఖలా గా నమోదు చేయబడిన భూమిని ఇతరుల పేరున పట్టాలుగా మార్చారు. నిబంధనలకు అనుగుణంగా అన్ని అర్హతలు కలిగి ఉన్న సామాన్యులు చెప్పులు అడిగేలా తాహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోని అధికారులు నిబంధనలకు విరుద్ధంగా బిలాదాఖలా, లావుని పట్టాలు కలిగి ఉన్న భూములను పట్టాలుగా మార్చడంపై స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలోనూ చెన్నూరు తహసిల్దార్ కార్యాలయంలో అనేక అక్రమాలు వెలుగు చూసినప్పటికీ ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించి మామూలుగానే తీసుకోగా, చెన్నూరు రెవెన్యూ కార్యాలయంలో అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ లావాదేవీల కారణంగా అధిక ఆదాయం వస్తున్న నేపథ్యంలోనే గత రెండేళ్లుగా చెన్నూరు తహసిల్దార్ బదిలీ పై అధికారులు జాప్యం వహిస్తూ వస్తున్నారని, ఎన్నికల వేళ బదిలీలో వచ్చిన పలువురు తహసిల్దార్లు ఇప్పటికే బదిలీ కాగా చెన్నూరు తహసీల్దార్ ను మాత్రం బదిలీ చేయకుండా ఉన్నతాధికారులు సైతం చెన్నూరు రెవెన్యూ కార్యాలయంలో జరిగే అక్రమాలను కొమ్ముకాస్తూ భారీగా ముడుపులు పుచ్చుకుంటున్నారని ఆరోపణలు స్థానికంగా ఉన్నాయి. మామూళ్ల కోసమే జాతీయ రహదారి సమీపంలో గల కోట్లాది రూపాయలు విలువ కలిగిన సర్వే నెంబరు 867లో గల బిలాదాఖలా రూపంలో గల భూములను పట్టాలుగా మార్చారని, లావుని పట్టా, బిలాదాఖలా వంటి భూములను పట్టలుగా మారుస్తే విధుల నుండి భాహిష్కరిస్తారనే కఠిన నిబంధనలు రెవెన్యూ చట్టంలో ఉన్నప్పటికీ, ఎలాంటి బెరుకూ లేకుండా కాసుల కోసమే రెవెన్యూ నిబంధనలకు విరుద్ధంగా ఇలాంటి చర్యలు చేసే అధికారులపై విచారణ జరిపి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# జిపిఓ లకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి పక డ్బందీ ఏర్పాట్లు

### రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెట రీ లోకేష్ కుమార్

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 3, (ప్రజా జ్యోతి)**

ఇటీవల జరిగిన పరీక్షల్లో ఉత్తీ ర్ణులైన జిపిఓ లకు నియామక పత్రాలు అందజేసేందుకు హై దరాబాదులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చేర్చేందుకు పక డ్బందీ ఏర్పాట్లు చేయాలని తె లంగాణ రాష్ట్ర రెవెన్యూ ప్రిన్సి పల్ సెక్రెటరీ లోకేష్ కుమార్ ఆ దేశించారు. అర్హత కలిగిన జిపి ఓ ఎస్ లకు నియామక ఉత్త ర్వుల పంపిణీ" ని సమీక్షించ డానికి, రెవెన్యూ/సిసిఎల్ఎ కా ర్యదర్శి బుధవారం జిల్లా కలెక్ట ర్లు, అదనపు కలెక్టర్లు (రెవె న్యూ)తో గూగుల్ మీట్ ద్వారా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అద నపు కలెక్టర్ శ్యామలాదేవి, క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొ న్నారు. హైదరాబాద్ నుండి రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రట రీ లోకేష్ కుమార్ బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడి యో



కాన్ఫరెన్స్ నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి అవసర మైన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అన్ని జిల్లా కలెక్టర్ల కు రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సె క్రటరీ లోకేష్ కుమార్ ఆదే శా లు జారీచేశారు. రాష్ట్ర వ్యాప్తం గా జీపీఓ పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నియామక పత్రా లు ఈ నెల 5వ తేదీన హైద రాబాద్ హైటెక్స్‌లో రాష్ట్ర ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందజేయనున్నార ని తెలిపారు. అభ్యర్థులు హై దరాబాద్ కు చేరుకునే విధంగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చే యాలని సూచించారు. అలాగే జిల్లాల వారీగా ఎంపికైన అభ్య ర్థులకు ముందుగానే సమాచా రం అందించి, సమయానికి హై టెక్స్‌కు చేర్చాలని ఆదేశించా రు.

